# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 24 డిసెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 265 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## పీవీకి సీఎం రేవంత్ నివాళులు

2

## అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

నేడు స్టేషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశం

2

## బీసీలకు 35 శాతం రిజర్వేషన్లు

### బాలికల హాస్టళ్లలో తక్షణ మరమ్మత్తులు

### 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు

### బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో చంద్రబాబు నాయుడు

**అమరావతి డిసెంబర్ 23(నిఘా న్యూస్):** స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పరమైన పోరాటం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. పింఛన్లు తొలగించడం లేదని.. ఇందుకు సంబంధించిన తనిఖీలు జరుగుతున్నాయని సీఎం స్పష్టం చేశారు. స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్. శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. అందరికీ ఇచ్చేలా పథకాలు ఇస్తూనే, వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా లబ్ది జరిగేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీల కోసం

..మిగతా 2లో

## ఏడాదిన్నరలో... పది లక్షల ఉద్యోగాలు

### భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్రం యోచన

- యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు
- ఉద్యోగాల భర్తీలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట
- యువత సామర్థ్యాన్ని, ప్రతిభను వినియోగించుకోవడమే లక్ష్యం
- రోజుగార్ మేళాలో 71 వేల మందికి నియామక పత్రాలు అందజేసిన మోడీ
- ఉద్యోగాల కల్పనలో మేక్‌ఇన్ ఇండియా,
- ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా కీలక పాత్ర

**న్యూ ఢిల్లీ డిసెంబర్ 23(నిఘా న్యూస్):** తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ పక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71 వేల మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71 వేల మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని, నివారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకు వెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు

..మిగతా 2లో

## రోడ్డు నాణ్యతను పరిశీలించిన పవన్

### 44 గ్రామాల మంచినీటి పనులకు మరమ్మత్తులు

### కృష్ణా జిల్లాలో పలు పనులకు శంకుస్థాపన

2

## కడపలో కిస్సా కుర్సీకా

### ఎమ్మెల్యే మాధవీరెడ్డికి కుర్చీ లేకుండా అవమానం

### జయశ్రీ పేరుతో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నది ఎవరు

**కడప డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** దీంతో అక్కడ కొంత ఉద్రిక్తత ఏర్పడిరది. సమావేశానికి ముందే కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మేయర్ డౌన్ డౌన్ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్‌సీపీ పాలక వర్గం, కడప ఎమ్మెల్యే మాధవి మధ్య కుర్చీ వివాదం నడుస్తోంది. 'ఈ క్రమంలో మేయర్, ఎమ్మెల్యేమాటల యుద్ధం జరిగింది. కాగా కడప కార్పొరేషన్‌లో తనకు కుర్చీ లేకపోవడంతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి నిలబడే నిరసన వ్యక్తం చేశారు. ఆయనకు మహిళలంటే చిన్నచూపు. అందుకే మహిళలను నిలబెట్టారు. వైకాపా పాలనలో కుడి, ఎడమ వైపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేలకు

..మిగతా 2లో

## నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

### కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** నో డిటెన్షన్ విధాన్నాన్ని ఎత్తివేస్తూ, పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసింది. దీంతో ఇకపై వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతిలో చదవాల్సిఉంటుంది. విద్యాహక్కు చట్టం- 2019కు చేసిన సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలు అందులో తెలుగు రాష్ట్రాలు మినహా, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థి పైతరగతులకు ప్రమోట్ కావడంలో విఫలమైతే, మళ్లీ పరీక్ష రాసేందుకు కొంత సమయం ఇస్తారు. ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే, సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3 వేల కేంద్రీయ

..మిగతా 2లో

## నేటి నుంచి జగన్ పులివెందుల పర్యటన

### నాలుగు రోజుల పాటు సొంతూరులోనే మకాం

2

## శ్రీశైలం క్షేత్రంలో అన్యమత ప్రచారం నిషేధం

### అలా చేస్తే చట్ట ప్రకారం శిక్షార్హం

2

## వాళ్లు ఓయూ జేఏసీ నేతలు కాదు

### అల్లు అర్జున్ ఇంటిపై దాడి నిందితులకు బెయిల్ మంజూరు

2

## అంగరంగ వైభవంగా పీవీ సింధు పెళ్లి

### ఉదయపూర్ వేదికగా ఒక్కటైన జంట

### నేడు హైదరాబాద్‌లో వివాహ విందు

**ఉదయపూర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరా బాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇవి చూసిన అభిమానులు సింధు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు. కాగా, సింధు పెళ్లి చేసుకున్న వెంకట దత్త సాయి పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె

..మిగతా 2లో

## ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ మృతి



### శ్యామ్ బెనగల్‌గా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ వాసి

ముంబై, డిసెంబర్ 23 (నిఘా న్యూస్): భారతీయ సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం

..మిగతా 2లో

# ఏడాదిన్నరలో పది లక్షల ఉద్యోగాలు

**మొదటి పేజీ తరువాయి...**

పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని, ఇలాగే ముందుకు సాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందన్నారు. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించక పోవడం వల్ల దేశం వెనకబడి పోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందుకనుగుణంగా మేక్ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని, అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో స్వయం ప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71 వేల మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో

మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడిరచారు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడిరది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ఈ రోజు ఇచ్చిన 71 వేల ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు, 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

## రోడ్డు నాణ్యతను పరిశీలించిన పవన్

**విజయవాడ, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** కంకిపాడు మండలంలోని గొడవర్రు గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం పర్యటించారు. రూ.3.5 కోట్ల వ్యయంతో శరవేగంగా జరుగుతున్న గొడవర్రు -రొయ్యూరు రోడ్డు పనులను పవన్ పరిశీలించారు. ఇటీవల కంకిపాడులో జరిగిన బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విజ్ఞప్తి మేరకు ఆధ్వాన్నంగా ఉన్న రొయ్యూరు రోడ్డును వెంటనే అభివృద్ధి చేయాలంటూ పవన్ ఆదేశాలు జారీ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు తుదిదశకు చేరుకోవడంతో పవన్ పరిశీలించారు. స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే జిల్లాలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. గుడివాడ నియోజకవర్గం పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గం పరిధిలోని 44 గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరరా వ్యవస్థకు మరమ్మత్తులు చేపట్టారు. గ్రామీణ ప్రాంతంలో నీటి సరఫరా సరిగా లేదన్న విషయం పల్లె పండుగ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ దృష్టికి గుడివాడ శాసనసభ్యుడు వెనిగండ్ల రాము తీసుకురాగా... రూ. 3.8 కోట్ల నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఫిల్టర్ బెడ్లు పూర్తిగా దెబ్బ తినడంతో పంచాయతీకి రూ. 4 లక్షల ఖర్చు చేసి ఫిల్టర్ బెడ్లు మార్పు చేశారు. 14 గ్రామాల పరిధిలో ఫిల్టర్ బెడ్ల మార్పు పక్రియ పూర్తి అయిన క్రమంలో సోమవారం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మల్లాయపాలెం రక్షిత మంచి నీటి సరఫరా కేంద్రం వద్ద క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. స్టోరేజీ ట్యాంక్, ఫిల్టర్ బెడ్లతోపాటు- 14 గ్రామాల్లో మరమ్మతులకు ముందు, తర్వాత నీటి నమూనాలను పరిశీలించారు. క్షేత్ర స్థాయి పరిశీలన నిమిత్తం గుడివాడ నియోజకవర్గానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కి స్థానిక శాసనసభ్యులు వెనిగెండ్ల రాము ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గారు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ , జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.గుడివాడలో జనసేన, బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు.

## నేటి నుంచి జగన్ పులివెందుల పర్యటన

**కడప, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నేటినుంచి పులివెందులలో పర్యటించనున్నారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు సొంత నియోజవర్గంలో జగన్ పర్యటిస్తారు. ఈ మేరకు పార్టీ వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశాయి. మంగళవారం బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని.. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం పర్యటన మొదలవుతుంది. ఈ నెల 27న సాయంత్రం తిరిగి బెంగళూరుకు వెళ్ళిపోతారు. మంగళవారం బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం ప్రేయర్ హాల్‌లో జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఆ తర్వాత కడప నియోజకవర్గ నాయకులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు ఇడుపులపాయ నుంచి పులివెందుల బయలుదేరి వెళ్లి రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారు. 25న ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు తాతిరెడ్డిపల్లిలో రామాలయాన్ని ప్రారంభించి, పులివెందుల చేరుకుని రాత్రికి బస చేస్తారు. పులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో వైఎస్ జగన్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. ఉదయం 9 గంటలకు పులివెందుల విజయా గార్డెన్స్‌లో జరగనున్న వివాహానికి వైఎస్ జగన్ హాజరవుతారు. అనంతరం బయలుదేరి బెంగళూరు వెళతారు.

## కడపలో కిస్సా కుర్సీకా

**మొదటి పేజీ తరువాయి...**

కుర్చీ వేయకపోవడంలో ఆంతర్యమేంటి. కడప అభివృద్ధిని కుంటుపరిచారు. ఇక్కడ జరిగిన అవినీతిపై మాట్లాడాలి. అవినీతిపై చర్చిస్తానే సమావేశాలు జరగకుండా చేస్తున్నారు' అని మాధవీరెడ్డి విమర్శించారు. ఈ క్రమంలో మేయర్ సురేశ్ బాబు, ఎమ్మెల్యే మాధవీరెడ్డికి మధ్య వాదోపవాదాలు సాగాయి. కుర్చీ లేక పోవడంతో ఎమ్మెల్యే నిలబడే ఉన్నారు. మేయర్ కుర్చీకి ఒక వైపు తెదేపా, మరో వైపు వైకాపా కార్పొరేటర్లు నిల్చొని నిరసన తెలిపారు. మేయర్ కుర్చీ వెనక ఇరుపక్షాల వాదోపవాదనలు సాగాయి. పోటాపోటీ నినాదాలతో సమావేశంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. తెదేపా, వైకాపా కార్పొరేటర్ల మధ్య తోపులాట చోటుచేసుకుంది. మేయర్‌కు క్షమాపణ చెప్పాలంటూ వైకాపా కార్పొరేటర్లు కింద బైఠాయించి నిరసన తెలిపారు. ఇదే సందర్భంగా సమావేశానికి ఆటంకం కలిగిస్తున్నారంటూ వైకాపా నుంచి తెదేపాలోకి వెళ్లిన ఏడుగురు కార్పొరేటర్లను సస్పెండ్ చేస్తున్నట్లు మేయర్ సురేశ్‌బాబు ప్రకటించారు. వైకాపా కార్పొరేటర్లను సస్పెండ్ చేయాలని తెదేపా సభ్యులు డిమాండ్ చేశారు. మరోవైపు ఎమ్మెల్యేకు కుర్చీ ఇవ్వక పోవడంతో నగరపాలక సంస్థ కార్యాలయం బయట ఆమె వెంట వచ్చిన కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. మేయర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. మహిళను గౌరవించాలని డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయ పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు.

# బీసీలకు 35 శాతం రిజర్వేషన్లు

**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత, సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని, దీనికి కూడా చట్టబద్ధత తెస్తామని సీఎం తెలిపారు. దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను కోల్పోయారని, రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారన్నారు. వీటిని పునరుద్ధరించేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సీఎం సమీక్షలో చర్చించారు. న్యాయపరంగా తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పొందడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కోర్టు తీర్పులు పరిశీలించి,న్యాయ పరంగా ముందుకెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనబీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బీసీ విద్యార్థుల హాస్టళ్లు ఉన్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794 మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అద్దె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డ్యూట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండిరగులో ఉన్నాయి. వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సర బ్జడెట్‌లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండిరగ్ లో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకుగాను ప్రభుత్వం బ్జడెట్ లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొనుగోలు చేసి విద్యార్థులకు అందించనుంది. డ్యూట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. 13 బీసీ స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి 5720 మంది డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించారు. త్వరలోనే ఆన్ లైన్ తరగతులు కూడా చేపట్టనున్నారు. సివిల్స్ కు ఏటా 100 మందికి శిక్షణ ఇచ్చేందుకు స్టడీ సర్కిల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. సీఆర్డీఏ పరిధిలో ఐదు ఎకరాలను సివిల్ సర్వీస్ కోచింగ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించనుంది. దీని కోసం ఇప్పటికే భవనానికి సంబంధించిన డీపీఆర్ సిద్ధం కాగా..500 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 2014-19 మధ్య విదేశాల్లో చదువుకున్న బీసీ విద్యార్థులకు రూ.81.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం నిధులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. వీటి కోసం 2024-25 బ్జడెట్ లో రూ.36.11 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి జిల్లాల్లో 13 బీసీ భవనాల నిర్మాణాలకు 2016-17లో నాటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో మూడు భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో భవనం పూర్తికి రూ ఐదు కోట్లు ఖర్చు కానుండగా పెరిగిన ఖర్చుల నేపథ్యంలో రూ.10 కోట్లు కేటాయించాలని బీసీ నేతలు కోరుతున్నట్లు సమీక్షలో చర్చించారు. అయితే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మూడు బీసి భవనాలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. మిగిలిన భవనాల నిర్మాణానికి ఇతర జిల్లాల్లో భూసేకరణ పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్జడెట్ లో రూ.896.79 కోట్లు కేటాయిచింది. రుణాల మంజూరుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. గొర్రెల పెంపకం దారులకు అందించాల్సిన చేయూతపైనా సమీక్షలో చర్చ జరిగింది. అదే విధంగా గత తెలుగుదేశం హయాంలో 13 జిల్లాల్లో కాపు భవన్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ. రెండు కోట్ల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించింది. అయితే వీటిలో 4 భవనాల నిర్మాణం ప్రారంభం కాగా గత ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. నిలిచిపోయిన 4 కాపు భవనాలను కూడా పూర్తి చేసేందుకు అవసరమైన రూ.5.40 కోట్ల విడుదలకు సీఎం అంగీకారం తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాహ్మిణ్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని అధికారులు వివరించారు.ప్రతి సామాజిక వర్గానికి ఇలా కో-ఆపరేటివ్ ఫైనాన్స్ సోసైటీ ఏర్పాటు చేసి ఆయా వర్గాలను బలోపేతం చేసేందుకు పని చేయాలని సీఎం సూచించారు. ప్రతి సామాజికవర్గంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న వాళ్లు తమ వర్గానికి ఎంతో కొంత సాయం చెయ్యాలని చూస్తున్నారని తెలిపారు.ఇలాంటి వారిని ప్రోత్సహించి ఆర్థికంగా ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని సీఎం కోరారు. ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లు రాష్ట్రంలో త్వరలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. స్కిల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతిశాస్త్రం, డిజిటల్ లిటరసీ, లీగల్ అవేర్నెస్ వంటివి ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందించనున్నారు. 26 జిల్లాల్లోని 104 బీసీ హాస్టళ్లలో పైలట్ ప్రాజెక్టులుగా దీన్ని అమలు చేయనున్నారు.

## శ్రీశైలం క్షేత్రంలో అన్యమత ప్రచారం నిషేధం

### అలా చేస్తే చట్ట ప్రకారం శిక్షార్హం

నంద్యాల, **డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటి మాత్రమే కాదు అష్టాదశ అమ్మవారి ఆలయాల్లో ఒకటి అయిన శ్రీశైలం మహాక్షేత్రంలో ఇకపై అన్యమత ప్రచారం చేయకుండా ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శివయ్య ఇక్కడ మల్లికార్జునుడుగా అమ్మవారు భ్రమరాంబగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఆదిదంపతుల దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల్లోమాత్రమే కాదు దేశంలో అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తాయి. తాజాగా శ్రీశైలం మహా క్షేత్రంలో దేవాదాయ శాఖ సరికొత్త నిబంధనలను తీసుకొచ్చి,. సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ నిబంధనలను అనుసరించి శ్రీశ్మెలక్షేత్ర పరిధిలో అన్యమత ప్రచారం, అన్యమతాలకు సంబంధించిన కార్యకలాపాలు, అన్యమతచిహ్నాలు ప్రదర్శించడం పూర్తిగా నిషేధం విధించారు. ఈ విషయాన్ని శ్రీశ్మెల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైలం ఈఓ మాట్లాడుతూ అన్యమత సూక్తులను, చిహ్నాలను, భోదనలను, అన్యమతానికి సంబంధించిన ఫోటోలు కలిగిఉన్న వాహనాలు కూడా క్షేత్ర పరిధిలోకి అనుమతించబడవని పేర్కొన్నారు. శ్రీశ్మెల క్షేత్ర పరిధిలో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అన్యమత ప్రచారాలకు, అన్యమత కార్యక్రమాలకు సహకరించడం కూడా చట్టం ప్రకారం శిక్షార్హమే అని అన్నారు. కనుక ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలు పాటించాలని సూచించారు. అయితే నిబంధనలు ఉల్లంఘించిన విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడతాయని ఈఓ హెచ్చరించారు.

## నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

**మొదటి పేజీ తరువాయి...**

విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశం గనక ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పటికే 16 రాష్ట్రాలు దిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేశాయని సదరు అధికారి పేర్కొన్నారు. హరియాణా, పుదుచ్చేరి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మిగతా రాష్ట్రాలు మాత్రం ఈ విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు అధికారి తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్రం డిటెన్షన్ విధానం పై గతంలో రాష్ట్రాల నుంచి అభిప్రాయాలను కోరింది. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే ఇక్కడ 'నో డిటెన్షన్ విధానం' కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## పీవీకి సీఎం రేవంత్ నివాళులు

**హైదరాబాద్ డిసెంబర్ 23(నిఘా న్యూస్):** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.

# వాళ్లు ఓయూ జేఏసీ నేతలు కాదు

**హైదరాబాద్ డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో నిందితులకు కోర్టు బెయిల్ విధించింది. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి అల్లు అర్జున్‌పై విమర్శలు చేయడం, తన వ్యక్తిత్వంపై దుష్ప్రచారం జరుగుతున్నదని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆదివారం మరోసారి ఉద్రిక్తత పరిస్థితి తలెత్తిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటిపై 10 మంది యువకులు దాడి చేశారు. గేట్లను తోసుకుంటూ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు. అడ్డుకున్న సిబ్బందిని చితకబాదారు. ఆవరణలోని పూలకుండీలను ధ్వంసం చేశారు. అల్లు అర్జున్ ఖబర్దార్ అంటూ నినాదాలు చేశారు. అల్లు అర్జున్ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వచ్చి యువకులను అరెస్ట్ చేశారు. అల్లు అరవింద్ మేనేజర్ కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు బీఎన్ఎస్ 331(5), 190, 191(2), 324(2), 292, 126(2), 131 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. ఓయూ జేఏసీ నేతలుగా చెప్పుకున్న వారిని చౌటుప్పల్‌కు చెందిన నాగరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నగేశ్, కొడంగల్ నియోజకవర్గానికి చెందిన రెడ్డి శ్రీనివాస్, మోహన్, చర్లపల్లికి చెందిన ప్రేమ్‌కుమార్, షాద్‌నగర్‌కు చెందిన ప్రకాశ్‌గా గుర్తించారు. కాగా, సోమవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీసులు నిందితులను వనస్థలిపురంలోని జడ్జి నివాసంలో హాజరుపరిచారు. దీంతో వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. రూ.10 వేల చొప్పున ఒక్కొక్కరు రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు.

### ఓయూ జేఏసీ నేతలు కాదు.

దాడికి పాల్పడిన వారు ఓయూ జేఏసీ పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. కానీ వాళ్లు ఓయూ జేఏసీ నేతలు కాదని పోలీసులు స్పష్టంచేశారు. దాడిలో కీలకపాత్ర పోషించిన రెడ్డి శ్రీనివాస్ కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుర్తించారు. 2019లో కాంగ్రెస్ నుంచి జడ్పీటీసీగా కూడా పోటీ చేశాడని, అతడు సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తుంటాడని తెలుస్తున్నది. మిగిలిన యువకులు కూడా కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పని చేస్తున్నారని సమాచారం. మరోవైపు దాడిలో పాల్గొన్న రెడ్డి శ్రీనివాస్ వీడియో, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. మళ్లీ 1500 మందితో వచ్చి దాడి చేస్తామని ఆ వీడియోలో హెచ్చరించాడు.

## అంగరంగ వైభవంగా పీవీ సింధు పెళ్లి

**మొదటి పేజీ తరువాయి...**

తండ్రి పీవీ రమణ స్వయంగా వెల్లడిరచిన విషయం తెలిసిందే. ఇక ఈనెల 14న వీరిద్దరి ఎంగేజ్మెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో షేర్ చేస్తూ? 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో, తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్ ఇచ్చింది. ఆదివారం రాత్రి 11.20 గంటలకు రాజస్థాన్‌లోని ఉదయ్ సాగర్ లేక్‌లోని సుందరమైన రాఫెల్స్ హోటల్‌లో మూడుముళ్ల బంధంతో ఈ జంట ఒక్కటయ్యారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖుల నడుమ వీరి పెళ్లి వేడుక జరిగింది. ఈ పెళ్ళికి కేంద్రసాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని దీవించారు. అందుకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

### నేడు స్టేషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్)::** సినీనటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీ

# ఏసుక్రీస్తు జీవితం స్ఫూర్తిదాయకం

- ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, డిసెంబరు 23 (నిఘా న్యూస్):** ఏసుక్రీస్తు జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకం అని, యేసు క్రీస్తు ఆశీస్సులు రాష్ట్రం,జిల్లాపై ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన హైటీ క్రిస్టమస్ – 2024 కార్యక్రమానికి ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం క్రిస్టియన్ హైటీ కార్యక్రమన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తరపున మంత్రి ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్ సోదరులు బరియేల్ గ్రౌండ్ అడిగితే వారికి భూమి కేటాయించాలని అధికారులకు తెలియజేసి అవకాశం ఉంటే కాంపౌండ్ వాల్ కూడా నిర్మించాలని సూచించినట్లు చెప్పారు. పాస్టర్లకు గౌరవ వేతనం కింద నెలకు ఐదు వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.క్రిస్టియన్ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని క్రిస్టియన్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్టమస్ హైటీకి విచ్చేసిన క్రిస్టియన్లకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టమస్ సందర్భంగా చర్చిల వద్ద భద్రత,పారిశుధ్యం, తాగునీరు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులను ఆదేశించనున్నట్లు పేర్కొన్నారు.క్రిస్టియన్లు సమస్యలు దృష్టి సారిస్తామన్నారు.శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ హైటీ కార్యక్రమంలో క్రిస్టియన్లు ఒకరికొకరు గౌరవంగా పలుకరించుకోవాలన్నారు. మన పాపాలను పారద్రోలడానికి ప్రభువు ఎన్నో శ్రమలు అనుభవించా రన్నారు. శాంతి,సమాధానాలతో అందరమూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ క్రిస్టియన్ల వేడుకలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. శాంతి,ప్రేమలతో అందరూ ముందుకు వెళ్లి ప్రజలకు మంచి సందేశం ఇవ్వాలని కోరుతూ అందరికీ ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్ కృపానందం యేసు జననాన్ని గూర్చిన వార్త క్రిస్టమస్ సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కృపారావు ప్రారంభ ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జాన్ మాట్లాడుతూ క్రిస్టయన్ల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్రిస్టమస్ హైటీ వేడుకలకు లక్ష రూపాయలు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.క్రిస్టియన్ లకు రియల్ గ్రౌండ్ ఏర్పాటు చేసుకునేందుకు భూ కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. కొత్తూరు నుండి వచ్చిన పాస్టర్ బాలరాజు బైబిల్ పఠనం చేశారు.రెండవ బైబిల్ పఠనంగా వజ్రపుకొత్తూరు నుండి వచ్చిన సూరాడ యేకబ్, నందిగాం మండలం నుండి వచ్చిన మూడవ బైబిల్ పఠనం పాస్టర్ చేశారు.బైబిల్ పఠనంపై దేవదాసు ప్రార్థన చేశారు. డివిడిబి కుమార్(బోసుబాబు) క్రిస్టియన్లకు ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కేండిల్ వెలిగించిన అనంతరం మంత్రి క్రిస్టమస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, జిల్లాలోని ఆయా సంఘాలకు సంబంధించి పాస్టర్లు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మసీదు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మౌలాలి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** హెచ్ బి కాలనీలోని న్యూ నరసింహనగర్ కాలనీలో మసీదు భవన నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అవసరమైన తోడ్పాటు అందిస్తూ మసీదు నూతన భవన నిర్మాణానికి పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. ఎలాంటి ఆటంకాలు రాకుండా మసీదు నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, ముస్లిం సోదరులు వాషింగ్ ఖాన్ ఇమామ్, ముస్తఫా మజాయిన్, హనీఫ్, ఎండి రిజ్వాన్, ఎండి జావీద్, ముజాహిద్ నవాజ్, కబీర్ భాయ్, సయ్యద్ సబేర్, అబ్దుల్ వాహీద్, నిసార్ అహ్మద్ గోర, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఉప్పల్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 24వ తేదీ మంగళవారం 11 కే.వీ. సరస్వతీ నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ భగాయత్ ఏఈ బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో సరస్వతీ కాలనీ, ఆర్టిఏ ఆఫీస్ లైన్, ఎస్ వి ఎం హోటల్ లైన్, నాగోల్ మెట్రో స్టేషన్ లైన్ లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కెవి శిల్పారామం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1:30 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో ఉప్పల్ శిల్పారామం, డి.మార్ట్ లైన్ వాసవి కన్స్ట్రక్షన్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## చిలుకా నగర్ లో క్రిస్మస్ వేడుకలు

**చిలుకా నగర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** చిల్కానగర్ క్రైస్తవ సహవాస సమాజం ఆధ్వర్యంలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ కాంగ్రెస్ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మానవుడిలో ప్రేమ, క్షమగుణం పెంపొందాలి అని క్రీస్తు ఆలోచన విధానం నిత్యం ఆచరణనియమని ఆయన చెప్పారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన తెలిపారు.విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణమయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జేమ్స్ రాజ్ పీటర్ పాల్ మరపాక నాగయ్య పల్నాటి దేవిడ్, పాస్టర్ ఆనంద్ పల్నాటి ఇసాక్ కిరణ్ పాస్టర్ వెంకటేష్ ఫ్రాన్సిస్ పంతులమ్మ సాయిలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆగం రెడ్డి, అమరేశ్వరి, సుశీల, శైలజ, శ్రీరామ్, గండికోట, దండుగల శంకర్ గణేష్, శ్రవణ్ అమర్ రాధాకృష్ణ, తూర్పాటి జంగయ్య సంధ్య, విజయ జగదీష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండలో టీటీడీ ధార్మిక ప్రవచనాలు

**పత్తికొండ, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి శుక్రవారం వరకు పత్తికొండలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రతి రోజు సాయంత్రం మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రముఖ నాటక రంగ కళాకారులు పాయసం పెద్ద రంగారెడ్డిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అమరావతి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ పత్తికొండ ప్రఖండ అధ్యక్షులు వీరరాజు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ రామలింగయ్య, ప్రముఖ నాటక రంగ కళాకారులు పాయసం పెద్ద రంగారెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జగ్గంపేట, డిసెంబర్ 23 (నిఘా న్యూస్:)** కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్. సోమవారం జగ్గంపేట మండలం జె కొత్తూరు గ్రామానికి చెందిన స్వర్గీయ గంటా అప్పారావు మంగయ్యమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గంటా పకీర్ రాజ్యలక్ష్మి దంపతులు, పోసిన అప్పన్న దొర కుమారి దంపతులు, గంట గంగారావు సత్యవేణి దంపతులు, పి బంగారయ్య బేబీ దంపతులు సిహెచ్ సత్యనారాయణ సుశీల దంపతులు, ఎల్ రామకృష్ణ ఇందిరా దేవి దంపతులు ఏ పాపారావు సుబ్బలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహ వద్ద ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నామని ఈ సోమవారం గంటా ఫకీర్ రాజ్యలక్ష్మి, దంపతుల ఆర్థిక సాయంతో అన్నా క్యాంటీన్ నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, అడపా మైనర్, అడపా తాతాజీ, నకిరెడ్డి శివ, అడపా గంగాధర్, అడపా అబ్బాయి, నకిరెడ్డి జియన్న, అలు గోలు సురేష్, లావేటి ఆనంద్, దేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతి కళ్యాణం

### మాజీ హెచ్ఎండిఏ కమిషనర్ చిరంజీవి, మేకల శివారెడ్డి

**ఉప్పల్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లోని శ్రీశ్రీశ్రీ స్వయంభు కాలభైరవుని జయంతి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ హెచ్ఎండిఏ కమిషనర్ చిరంజీవి పాల్గొన్న సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు రైతు సంఘం నాయకులు వారికి స్వాగతం పలికారు. అనంతరం శ్రీశ్రీశ్రీ స్వయంభు కాలభైరవుని దర్శనం చేసుకొని శివ పార్వతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. రైతు సంఘం నాయకులు వారు పూర్వం చేసిన మేలును స్మరించుకొని వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డి రైతు సంఘం నాయకులు మేకల శివారెడ్డి సల్ల రాజి రెడ్డి గోనె అర్జున్ రెడ్డి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు బంగ్లా శ్రీనివాస్ రవీందర్ రెడ్డి శ్రీహరి వినయ్ సాగర్ నరేంద్ర చౌదరి ఆలయ కమిటీ సభ్యులు కమ్మ లక్ష్మణ్ వినోద్ రెడ్డి కంచెమీధి శివయ్య ముదిరాజు ఈగ సంతోష్ ఉపేందర్ చింతల నరసింహారెడ్డి రమాకాంత్ రెడ్డి నాయకులు జితేందర్ రెడ్డి అన్య బాలకృష్ణ భూజేందర్ రాజశేఖర్ చందు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడీని అరికట్టండి

- విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతి పత్రం అందజేత
- విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చేన్నోజు

**ఎల్బీనగర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** విద్యా కమిషన్ చైర్మన్ కమిటీ సభ్యులు ఆకునూరు మురళి పి.ఎల్.విశ్వే శ్వరావుని సోమవారం విద్యా కమిషన్ కార్యాలయంలో కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు కలిసి కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ రూపొందించిన కరపత్రంలోని పలు సూచనలు పరిగణలోనికి తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా గుర్తించబడిన పేదలు తమ బిడ్డలు దోపిడీకి గురవుతున్నారని సత్వరమే ఫీజులను నియంత్రణ చట్టం రూపొందించి అమలు చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పట్టభద్రులు కనీస వేతనాలు అందక వెట్టిచాకిరికి గురవుతున్నారని ప్రభుత్వ పాఠశాలలు శిథిల అవస్థలో ఉన్నాయని గత నెల హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో గేటు విరిగి బాలుడు చని పోవడం బాధాకరమని ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాల కల్పన యుద్ధ ప్రాతిపదిక అభివృద్ధి చేయాలన్నారు.ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పేదలకు ప్రవేశం ఉండేలా ఏకైకృత విద్యా విధానం రూపొందించాలన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో విద్యార్థుల మరణాలపై కమిటీ వేయాలని పెంచిన భోజన చార్జీలు పెరిగిన ధరలకు అనుకూలంగా లేవని పునః పరిశీలన చేయాలని కోరారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల సమావేశంలో కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ రూపొందించిన కరపత్రంలోని సూచనలు పరిగణలోనికి తీసుకోవాలన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం, ఉద్యోగుల శ్రమ దోపిడి, ప్రభుత్వ పాఠశాల మౌలిక సౌలతులపై చర్చించారు. సమస్యలను పరిష్కార దిశగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికా బద్ధంగా నిధులు కేటాయించడంతో పాటు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని శాంతినగర్, శ్రీనగర్ కాలనీలలో స్థానిక కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించి చాలా ఏళ్లు గడిచిపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు కాలనీ వాసులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ త్వరలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు చేపడతామని తెలిపారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసరాలు అందజేత

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

**ముస్తాబాద్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్సి కాలనీకి చెందిన పర్స రాజు అనే వ్యక్తి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగిందని, ఆ కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని బాల్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు బీసీ సెల్ మండల అధ్యక్షుడు శీల ప్రశాంత్,సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ మాజీ కో ఆప్షన్ సభ్యులు షాదుల్ పాప, యారాటి కరుణాకర్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు సడిమేల బాలయ్య,సీనియర్ నాయకులు ముద్దం రాజు మామిండ్ల ఆంజనేయులు తలారి నర్సయ్య మచ్చ కొండయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో నిలిచిపోయిన.. వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు

**బోడుప్పల్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2022 లో కోటి రూపాయల వ్యయంతో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. కేవలం పిల్లర్ల దశలోనే ఆగిపోయి సంవత్సరం గడుస్తున్నా నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదు. భగత్ సింగ్ యువజన మండలి సాయిని నవీన్ కుమార్ ప్రజావాణిలో నిర్మాణంపై వినతి పత్రమును అధికారులకు అందజేశారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు దృష్టి పెట్టి పనులు ముందుకు సాగేలా చూడాలని, పనులు వేగవంతం చేసి మార్కెట్ సముదాయాన్నిప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సాయిని నవీన్ కుమార్ తో పాటు బోడుప్పల్ ప్రజానీకం కోరుతున్నారు.

## దుకాణ సముదాయాలకు ఈనెల 28న వేలంపాట

**తూప్రాన్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ లోని దుకాణ సముదాయాలకు కిరాయి పద్ధతిన కేటాంచుటకు ఈనెల 28న బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి వెల్లడించారు. పట్టణంలోని పాత పురపాలక కార్యాలయం వద్దనున్న నాలుగు దుకాణాలకు షాపు నంబర్ 1,3,4,5 గల షెటర్స్‌లకు కిరాయి పద్ధతిన కేటాయించుటకు గాను వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఈ నెల 27 సాయంత్రం వరకు దరఖాస్తులను స్వీకరిస్తా మన్నారు. ఆసక్తి ఉన్న వారు ముందుగా పాత పురపాలక కార్యాలయం ప్రక్కన ఉన్న షాప్ లకు లక్ష రూపాయల డిడి, కమీషనర్ పేరున తీసుకొని పురపాలిక కార్యాలయంలో దరఖాస్తు వెంట జత చేసి ఇవ్వవలసిందిగా కమిషనర్ తెలిపారు.

# నల్లమిల్లి సత్య ప్రమాణానికి నాలుగు వసంతాలు

- భగవంతుడు ఎవరినీ శిక్షించడు, వరాలనివ్వడు లిఅర్హత ప్రవర్తనను బట్టి అవకాశాలు ఇస్తాడు
- నా ప్రమాణంలో నిజం ఉంది కనుక గణపయ్య నా వైపు తీర్పు ఇచ్చాడు
- లక్ష్మీగణపతి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

**బిక్కవోలు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సరిగ్గా నాలుగు సంవత్సరాల క్రితం ఇదే రోజు అనగా డిసెంబర్ 23న సత్య ప్రమాణాల ఘట్టం జరిగింది. ఆ సత్య ప్రమాణాల విశ్లేషణ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కూడా సృష్టించిన సంగతి అందరికీ విధితమే ఆరోజు మీడియా మొత్తం ఇదే అంశాన్ని హైలైట్ చేసింది. నాడు సత్యప్రమాణం చేసిన తర్వాత వచ్చిన అసెంబ్లీ ఎన్నికలలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిజాయితీకి దైవం అండగా నిలిచింది. ప్రజలు ఎన్నికలలో బ్రహ్మరథం పట్టారు. నిజం నిప్పులాంటిదని నిరూపించి గెలిచిన నల్లమిల్లి తాను సత్యప్రమాణం చేసి నాలుగేళ్ళు పూర్తైన సందర్భంగా అదే బిక్కవోలు లక్ష్మీగణపతి స్వామి వారిని నేడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యమేవ జయతే అని గాంధీ మహాత్ముడు చెప్పిన విషయం గుర్తుచేస్తూ సత్యమే జయిస్తుంది ఎప్పటికైనా అని 2020 వ సంవత్సరం, డిసెంబరు 23 వ తేదీన ఇదే లక్ష్మీగణపతి ఆలయం ఒక అత్యద్భుతమైన రాజకీయ ఆవిష్కరణకి వేదికైందని ఆనాడు శాసనసభ్యునిగా ఉన్న దా సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు వారి సామంతరాజుల అవినీతి మొదలై యేడాదిన్నర కాలంలో పెచ్చుమీరిపోయిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తున్న నేపథ్యాన్ని తట్టుకోలేక అసహనంతో వారు నన్ను సతీసమేతంగా సత్యప్రమాణానికి ఆహ్వానించడం, నేను దానికి అంగీకరించి సత్యప్రమాణానికి రావడం ఈ సంఘటన నియోజకవర్గ ప్రజలకే కాకుండా ప్రపంచ వ్యాప్త తెలుగు వారందరికీ తెలిసేలా చేసింది. ఆరోజున నేను సత్యప్రమాణానికి ఇష్టపడను అనుకొని నాటి ఎమ్మెల్యే నాకు సవాల్ విసరడం, నేను రావడానికి అంగీకరించడంతో వారు పోలీసులను వాడుకొని నాపై, మా నాయకులపై దాష్టీకం జరిపించి మమ్మల్ని హౌస్ అరెస్టులు చేయించడం జరింది. మరలా మాట మార్చి వారు మధ్యాహ్నం 2.30 కి ప్రమాణం చేస్తారు మీరు 4.30 కి చేయండి అంటూ పోలీసులతో రాయబారం చేయించడం దానికి నేను అంగీకరించకపోవడం జరిగింది. చివరకు మీడియా జోక్యంతో ఇద్దరినీ 2.30 గంటలకే చేయించే ఏర్పాట్లు జరిగాయి. ఆంక్షల నడుమ, విపరీతమైన పోలీసు బందోబస్తు మధ్య, రోప్ పార్టీల సహకారంతో ఇక్కడకి తీసుకువస్తే ఇక్కడ సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ప్రవర్తించిన తీరు ఎంత దుర్మార్గంగా ఉందో ప్రపంచం అంతా చూసారు. ఏ ఆలయంలోనూ లేని విధంగా ఇక్కడ సాక్షాత్తు మూలవిరాట్ ని స్పృశించే అవకాశం ఉంది. ఆ మూలవిరాట్ సన్నిధిలో ఉన్నామనే స్పృహ లేకుండా నాడు ఆదిలక్ష్మి ప్రవర్తించిన తీరు దారుణం. స్వామి వారి సన్నిధిలో ఉండి కూడా నన్ను పరుష పదజాలంతో దూషించగా సూర్యనారాయణరెడ్డి అసహనంతో సాక్షాత్తూ ఆ స్వామి వారి పైనే చెయ్యి చేసుకోవడం మనం చూసాం ఈ చర్యతో ఆ లక్ష్మీగణపతి స్వామి వారి నుదిటిపై నున్న వెండి బొట్టు రాలి క్రింద పడిపోవడం మనం చూసాం. ఇంతటి అసహనానికి గురై వారు మమ్మల్ని పరుషపదజాలంతో దూషించినా, అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నా మేము సంయమనంతో వ్యవహరించి వారు అడిగిన విధంగా ఆ స్వామి వారి తొండంపై నేను నా భార్య చేతులు ఉంచి ప్రమాణం చేస్తే వారు మాత్రం పూలదండలపై చేతులు వేసి ప్రమాణం చేసారు. పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఈ కార్యక్రమం జరిగితే సూర్యనారాయణరెడ్డి బయటకు వచ్చి మహాలక్ష్మి ప్రమాణం చేయలేదు అని చెప్పడం జరిగింది. అయితే ఆయన మాటలు అబద్ధం అని నిరూపించేలా మా సుబ్బారెడ్డి సత్యప్రమాణం సంఘటన వీడియో తీయడం, ఆ వీడియోని మీడియాకి అందించడం ఆరోజు 5 కంటల పాటు టీవి ఛానెల్స్ లో డిబేట్ జరగడం ఆ డిబేట్ లో సూర్యనారాయణరెడ్డి సభ్యత, సంస్కారం లేకుండా ప్రవర్తించడం ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూ చూసారు. అయినప్పటికీ కూడా వారి వాదననే బలపరుచుకుంటూ అసత్యాన్ని సత్యంగా నమ్మించే ప్రయత్నాన్ని చేసారు కానీ చివరకు సత్యమే గెలిచింది అనేది వాస్తవం అని ఆయన అన్నారు. భగవంతుడు ఎవరినీ శిక్షించడు, ఎవరికీ వరాలనివ్వడు. ఎవరి అర్హతను బట్టి, ప్రవర్తనను బట్టి అవకాశాలు ఇస్తాడు. ఆ అవకాశాలను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని కల్పిస్తాడు అని సత్య ప్రమాణాల అనంతరం నాకు ఎమ్మెల్యే టికెట్ డోలాయమానంలో ఉన్న తరుణంలో సూర్యనారాయణరెడ్డి ఇక్కడకు వచ్చి భగవంతుని మీద అసత్య ప్రమాణం చేసినందునే టికెట్ రాలేదంటూ మాట్లాడటం జరిగింది. కానీ నాకు టికెట్ దక్కనీయకూడదంటూ వారు చేసిన ప్రయత్నం కారణంగా వారికి రాజకీయంగాను నష్టం జరిగింది, ఆర్థికంగాను నష్టం జరిగింది. నాకు టికెట్ రాకుండా చేసేందుకు వారు అనేక కోట్ల రూపాయిలు ఖర్చు చేయడం జరిగింది. అదంతా బూడిదలో పోసిన పన్నీరు అయింది అని ఈరోజు సత్యం గెలిచింది అనే విషయం మాత్రమే నేను చెపుతున్నా తప్పించి నేను వక్రభాష్యాలు చెప్పడం లేదు. లక్ష్మీగణపతి ఆశీస్సులతో, కార్యకర్తల శ్రమతో, ప్రజల అండదండలతో నేను శాసనసభలో అడుగుపెట్టడం జరిగింది. కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తూ ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు మండల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, బిక్కవోలు గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

**వరంగల్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల లవన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320, లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారియర్స్ ఆధ్వర్యంలో సోమవారం సిపిఆర్ కార్డియో పల్మనరీ రీసెర్సిటేషన్ పై అవగాహన కార్యక్రమం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్ డాక్టర్.ఆకారపు రాజగోపాల్ హాజరై సుమారు 200 మంది హై స్కూల్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించి, సిపిఆర్ ఎలా చేయాలో ఎలాంటి పరిస్థితుల్లో చేయాలో ఎలాంటి వారికి చేయాలో స్పెసిమన్స్ పైన చేసి చూపించి, కొందరు విద్యార్థులతో కూడా చేయించడం జరిగింది. సడన్ కార్డియాక్ అరెస్టు వలన ఎంతోమంది మరణిస్తున్నారు. ఈ అవగాహన కార్యక్రమం వలన ఏ ఒక్కరిని మనం బ్రతికించిన ఈ కార్యక్రమం సక్సెస్ అవుతుందని ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండి మిగతా వారికి కూడా అవగాహన కల్పించాల్సిందిగా కోరారు. స్కూల్ టీచర్స్ అందరికీ వారియర్స్ క్లబ్ సభ్యులందరికీ ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ షేర్ల అనిల్ కుమార్ కార్యదర్శి లయన్ కందికొండ కుమారస్వామి డైరెక్టర్స్ లయన్ ఎండి యాకూబ్ పాషా లయన్ జగన్నాథం లయన్ కందికొండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గణితం లేకుండా మానవ ప్రగతిని ఊహించలేము

### గోవిందపురంలో జాతీయ గణిత దినోత్సవం

**శ్రీకాకుళం, డిసెంబరు 23 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు చింత ఉమారావు ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. గణిత శాస్త్రం మానవ,సామాజిక అభివృద్ధిలో ఎంతో ప్రాముఖ్యత కలదని గణితం లేకుండా మానవ ప్రగతిని ఊహించలేమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల హరిబాబు,గణిత ఉపాధ్యాయులు చింత ఉమారావు విద్యార్థులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో కిసాన్ అగ్రిటెక్ సేవా కేంద్రం ప్రారంభం

**తూప్రాన్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో రైతులకు అందుబాటులో ఉండి నాణ్యమైన పురుగు మందులను ఎరువులను అందచేయుటకు గాను నూతనంగా ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రి ట్రేడర్స్ రైతు సేవా కేంద్రాన్ని గజ్వేల్ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ అధ్యక్షతన నూతనంగా ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మామిండ్ల కృష్ణ, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, బాణాపురం రాజు, కుమ్మరి రఘుపతి జమాల్పూర్ నర్సోజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, దుర్గం నాగేష్, కృష్ణగౌడ్, సిద్ధిరాములు గౌడ్ సత్యనారాయణ, పెంటా గౌడ్, సాదా వెంకటరాములు, జింక మల్లేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో సంఘ మిత్రల సమావేశం

**చంద్రగిరి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో పాకాల మండలంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం సంఘ మిత్రలతో ఎపిఎం రామ్మోహన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.పి.ఎం రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి నెల సంఘమిత్రలతో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో శ్రీనిధి, సిఎఎఫ్,బ్యాంకింగ్ వంటి విషయాలు గురించి చర్చించి అవగాహన కల్పించారని చెప్పారు.సంఘ మిత్రల విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఓ.బి లు,వెలుగు సిసిలు, సంఘమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

# వేగవంతంగా ఉపాధి హామీ పనులు

### సకాలంలో వేతనాల చెల్లింపు, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబరు 23 (నిఘా న్యూస్):** బిల్లులు సకాలంలో చెల్లిస్తుండటంతోనే పనులు వేగవంతం అవుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనులు,పల్లె పండుగ పనుల అమలుపై మంత్రి అచ్చెన్నాయుడు,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం, నరసన్నపేట శాసనసభ్యులు గొండు శంకర్,బగ్గు రామమూర్తి,తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణతో కలసి సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ తొలుత నియోజకవర్గాలు, మండలాల వారీగా చేపట్టిన పనులను వివరించారు. మంత్రి నేటికీ చేపట్టిన పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులకు సంబంధించి బిల్లులు సకాలంలో అందజేయడంతో పనులు వేగవంతం అయ్యాయన్నారు. ఇసుక సమస్య లేదనీ,సమస్యలు ఏమైనా ఉంటే తగిన చర్యలు చేపడతామన్నారు. సంబంధిత అధికారులు జిఎస్టీ,వెండర్ పై వస్తున్న ఇబ్బందులు తెలిపారు.రానున్న మూడు నెలల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన భవన నిర్మాణాలు అంగన్వాడి కేంద్రాలు,రైతు భరోసా,హెల్త్ క్లీనింగ్ సెంటర్స్, సచివాలయ భవనాలకు సంబంధించి ఎంత ఖర్చు అయింది పూర్తి స్థాయిలో నిర్మాణం చేయడానికి కావలసిన నిధులు వివరాలు అందజేయాలన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, తద్వారా ఆభవనాలు ప్రజలకు అందుబాటులోకి వస్తామన్నారు. ప్రతీ నెల మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో పరిశుభ్రత చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశానికి డ్వామా పిడి బి.సుధాకర్ రావు, పంచాయతీరాజ్ ఎస్సీ ఎం.శ్రీనివాసరావుఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ సుధాకర్,జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ రాణి మోహన్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ భాషా,పంచాయతీరాజ్ ఇఇ లు రామకృష్ణ, సూర్య ప్రకాష్, పిఆర్, ఆర్డబ్ల్యూఎస్,ఆర్ అండ్ బి,డ్వామా మండల స్థాయి ఇంజనీర్ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**మనోహరాబాద్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ లో తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ నేతృత్వంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని వేద పండితులచే గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో కొట్టాల యాదగిరి ముదిరాజ్, పట్టాల వెంకటేష్ యాదవ్, నత్తి వంశీ కృష్ణ, గురుస్వాములు తదితరులు హాజరైనారు.

# హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీపై కలెక్టర్ కు ఫిర్యాదు

- ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి
- ప్రమాదానికి కారణమైన యజమానిపై చర్యలకు డిమాండ్



**మద్దూర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** మద్దూర్ మండల కేంద్రంలో హెచ్.పీ గ్యాస్ గోదాంలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 50 లక్షలు, గాయపడ్డ వారికి 25 లక్షలా నష్ట పరిహారం చెల్లించాలని, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ఆంజిలయ్య గౌడ్, బాల్ రామ్ నేతృత్వంలో కలెక్టరేట్ ఎఓ జయసుధ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. గ్యాస్ ఏజెన్సీ యజమాని అక్రమ వ్యాపారంలో భాగంగా కార్మికుడు బలి అయ్యాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.సివిల్ సప్లై జిల్లా అధికారి నిర్లక్ష్యం కారణం ఈ సంఘటనకు కారణమని అన్నారు. కార్మికుడు చనిపోవడం మరో ఇద్దరు కార్మికులు తీవ్ర గాయాల పాలయ్యారని తెలిపారు. ఈ ఘటనకు కారకులైన గ్యాస్ ఏజెన్సీ యజమానిపై, పర్యవేక్షణ చెయ్యని అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప కనకప్ప మహేష్, ఎం.దస్తప్ప రాములు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ ప్రేమ విందు

**ఇల్లందు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలో 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ప్రేమ విందు భోజన కార్యక్రమ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొని స్థానిక పాస్టర్ లతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శంగా తీసుకొని మనుషులందరూ కష్టాల్లో ఉన్న సాటివారికి సహాయం చేయాలని అన్నారు. ప్రేమ కరుణా,త్యాగానికి ప్రతికగా జీసస్ అనుసరించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ఇల్లందు పాస్టర్స్ అధ్యక్షులు సకినాల డేవిడ్ రాజు సువర్ణ రాజు వి.డానియల్. ప్రసాద్. బాబురావు నతనయేలు సభస్టిన్ జాన్ ప్రకాష్. జకర్యా భక్తి సింగ్. జాన్ సోమరాజు విజయ్ స్వామి దాసు తదితరులు పాల్గొన్నారు.

# బీమా చెక్కు అందించిన కెడిసిసి బ్యాంక్

### గేదె కొనడం కోసం రుణం తీసు కోవడంతో బీమా వర్తింపు




**వేములవాడ, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** వేములవాడ డివిజన్ లోని చందుర్తి మండలకేంద్రనికి చెందిన లక్కర్స్ మహేష్ అనే పాడి రైతుకు సంబంధించిన గేదె అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. పాడి రైతు మహేష్ రుద్రంగి కెడిసిసి బ్యాంక్ లో డైరీఫామ్ లోన్ తీసుకోవడం వల్ల చనిపోయిన గేదెకు ఇన్సూరెన్స్ వర్తించింది. ఇన్సూరెన్స్ డబ్బుల చెక్కును కెడిసిసి బ్యాంక్ మేనేజర్ సిహెచ్ రమేష్ రైతుకు అందజేశారు. ఈ సందర్భంగా రైతు మహేష్ మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం తన పాడి గేదె మృతి చెందడం జరిగిందని రుద్రంగి సహకార బ్యాంకులో డైరీఫామ్ లోన్ తీసుకొని గేదెను కొనుగోలు చేశానని లోన్ ఉండడం వల్ల తన పాడి గేదెకు ఇన్సూరెన్స్ వచ్చిందని బ్యాంక్ వారు తెలపడంతో ఆనందం వేసిందని గేదె మృతి చెంది బాధలో ఉన్న తనకు ఇన్సూరెన్స్ చెక్కు ఊరట కలిగించిందని అన్నారు. రైతులకు అన్ని రకాలుగా సహకార బ్యాంక్ సేవాలందిస్తుందని రైతు సంతోషం వ్యక్తం చేస్తూ కెడిసిసి బ్యాంక్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రమేష్,అసిస్టెంట్ మేనేజర్ దేవరాజ్,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## డోర్నకల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**డోర్నకల్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ఏసు క్రీస్తు జన్మదిన సందర్భంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను పట్టణంలో సెయింట్ ఆగ్నేష్ హై స్కూల్ లో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలా సుమేర్ జైన్, మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా, కొటిలింగం, హరికృష్ణ, అశ్వత్, మున్నా హాజరైయ్యారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. విద్యార్థులు ఏసు ప్రభు పాటలతో డ్యాన్సులు నృత్యాలు చేస్తూ ప్రభు కృపకు మెచ్చే విధంగా వేషధారణతో కనిపించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులు క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని గుడిగండ్ల గ్రామంలో మృతి చెందిన బాలయ్య గౌడ్ మృతదేహానికి నివాళు లర్పించిన భారత రాష్ట్ర సమితి రాజుల ఆశి రెడ్డి మాజీ ఎంపిటిసి నర్సిరెడ్డి తిరుపతయ్య మాజీ సర్పంచ్ కిష్టప్ప బిఆర్ఎస్ నాయకులు ఉద్యమకారులు అబ్దుల్ గఫార్ కార్యకర్తలు పాల్గొన్నారు.
–నారాయణపేట, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):

## కమిషనర్ ఇలంబర్తిని కలిసిన కార్పొరేటర్ సునీత

### గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధుల కోసం విజ్ఞప్తి

**మల్కాజిగిరి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్ నగర్, మల్లికార్జున్ నగర్, గౌతమ్ నగర్ తదితర కాలనీలోని అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తిని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ లో పలు కాలనీలు, బస్తీల అభివృద్ధి పనుల కోసం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## వసంతపురి కాలనీలో యూజీడీ పనులు ప్రారంభం

### హాజరైన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

**మల్కాజిగిరి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ పరిధి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి వసంతపురి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సోమవారం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో డివిజన్ పరిధిలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ నవీన్, సత్యమూర్తి, కిషోర్, కాలనీ వాసులు యాదగిరి, సూర్యనారాయణ, వెంకటస్వామి, సోమయ్య, శ్రీనివాస్, సౌమ్య, రాము, శోభారాణి, సుజాత, వనిత, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

### ఘనంగా రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు

**తాండూరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజ్ కుమార్ అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శంకర హాస్పిటల్ వారి సహకారంతో గ్లోబల్ యువతరం ఫౌండేషన్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మాత్రలు, ఔషధాలు అందజేశారు. తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రాజ్ కుమార్ అభిమానులు ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. తాండూరులోని అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు.

## కుమ్మరగుంట సమస్యలను పరిష్కరించండి

### జనసేన శ్రీకాళహస్తి ఇంఛార్జి వినుత కోటకు విజ్ఞప్తి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, పాగాలి పంచాయతీ, కుమ్మరిగుంట గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని గ్రామంలోని మహిళలు శ్రీకాళహస్తి పట్టణం లోని జనసేన పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో ఇంఛార్జి వినుతకు విజ్ఞప్తి చేశారు. గత వారం ఎడతెరపిలేని వర్షాల కారణంగా ఇబ్బంది పడ్డప్పుడు ఆ గ్రామానికి వినుత వెళ్లి సమస్యలు, ఎంపీడీవో తెలిపినా స్పందించలేదని గ్రామస్థులు తెలిపారు. వెంటనే ఎంపీడీవోతో వినుత మాట్లాడి గ్రామంలోని సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. స్పందించిన ఎంపీడీవో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఇష్టా రాజ్యంగా రోడ్ల తవ్వకాలు..

# రోడ్లను ధ్వంసం చేసి ఇండ్లకు డ్రైనేజీ,నల్లా కనెక్షన్లు..!

### జలమండలి సిబ్బంది సహకారంతో రోడ్లను పగలగొడుతున్న వైనం

**అంబర్ పేట్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో కొంతమంది భవన యజమానులు కొత్తగా వేసిన సిసి, బిటి రోడ్లను ఇష్టానుసారం పగలగొట్టి తమ ఇండ్లకు డ్రైనేజీ,నల్లా కనెక్షన్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం కొత్తగా డ్రైనేజీ, నల్లా కనెక్షన్లు తీసుకునేవారు రోడ్డును తవ్వడానికి ముందుగా జిహెచ్ఎంసి నుండి అనుమతి పొందాల్సి ఉంటుంది. దీనికి గాను వారు కొంత రుసుము జిహెచ్ఎంసి ట్రెజరీలో జమ చేయాల్సి ఉంటుంది. అయితే బాగ్ అంబర్ పేట్ డివిజన్ లో కొంతమంది భవన యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లను ధ్వంసం చేసి తమ ఇండ్లకు ఆక్రమంగా డ్రైనేజీ, నల్లా కనెక్షన్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అడిక్ మెట్ సెక్షన్ లో పని చేసే కొంతమంది క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతో ఇండ్ల యజమానులు రాత్రికి రాత్రి రోడ్లపై ఇష్టానుసారం గోతులు తీసి కనెక్షన్లు తీసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్ల ధ్వంసం పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ భాగం అధికారులు, సిబ్బందికి ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి లో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందికి సైతం ఇండ్ల యజమానుల నుండి ముడుపులు అందుతుండడంతో వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదేవిధంగా డివిజన్ లోని వైభవ్ నగర్ కాలనీకి చెందిన ఓ భవన యజమాని జిహెచ్ఎంసి నుంచి అనుమతి పొందకుండా

ఇటీవల కొత్తగా వేసిన రోడ్డును తవ్వించి తన ఇంటికి డ్రైనేజీ కనెక్షన్ తీసుకున్నట్లు స్థానికులు తెలిపారు. అడిక్ మెట్ సెక్షన్ లో పనిచేసే ఓ ఉద్యోగి దగ్గర ఉండి మరి సిబ్బందితో రోడ్డును పగలగొట్టించి ఆ ఇంటికి కనెక్షన్ ఇప్పించినట్లు వారు తెలిపారు. కోట్లాది రూపాయల వ్యయంతో కొత్తగా వేసిన సీసీ రోడ్లను బహిరంగంగా ధ్వంసం చేస్తున్న జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అలాగే జల మండలి డ్రైనేజీ విభాగం సిబ్బంది దగ్గర ఉండి మరి రోడ్లను ధ్వంసం చేయించడం విడ్డూరంగా ఉందని వారంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## నల్లకుంట డివిజన్ బిజెపి బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు

**నల్లకుంట, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ లో భారతీయ జనతా పార్టీ ని బూత్ స్థాయిలో మరింతగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు డివిజన్ కార్పొరేటర్ వై.అమృత తెలిపారు. సోమవారం బిజెపి డివిజన్ కార్యాలయంలో కార్పొరేటర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు డివిజన్ లోని అన్ని బూత్ ల కు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే డివిజన్ లోని 46 బూత్ లకు సంబంధించి 36 బూత్ లకు పూర్తిస్థాయి కమిటీలను వేసినట్లు చెప్పారు. మరో రెండు రోజుల్లో మిగిలిన 10 బూత్ లకు కమిటీలను వేస్తామని తెలిపారు. ఒక్కో బూత్ కమిటీకి అధ్యక్షుడితో పాటు 12 మంది సభ్యులను నియమిస్తున్నామని కార్పొరేటర్ వెల్లడించారు. బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై యువకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని ఆమె తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు.

## ఆటలతో పదిలంగా ఆరోగ్యం

### పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**గుండ్ల పోచంపల్లి, డిసెంబర్ 23(నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ నేబర్ హుడ్ కమ్యూనిటీలో గత 45 రోజులుగా జరుగుతున్న ఆటల పోటీల ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం 45 రోజులు ఆటల పోటీలు నిర్వహించడం చాలా అభినందనీయం అని ఆటలు శారీరక, మానసిక దారుణ్యాన్ని పెంపొందిస్తాయని స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్, కౌన్సిలర్ అమరం సరస్వతి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ రామారావు మోహన్ రెడ్డి, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, కావేరి శ్రీధర్, మహేష్, డాక్టర్ భాస్కర్ రెడ్డి, పాపారావు, జయప్రకాష్, నవపాల్, నరేందర్, సందీప్, శ్రీనివాస్, నేబర్ హుడ్ మహిళలు, పురుషులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

**మద్దూర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో మాథ్స్ డే సందర్భంగా తరగతి వారిగా నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో గీతాంజలి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. వరుసగా నాలుగు ర్యాంక్ లు సాధించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వారిగా 122 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, మద్దూర్ గీతాంజలి హై స్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులు ప్రతిభ కనబర్చడం జరిగిందని అన్నారు. ప్రతిభను చాటిన విద్యార్థులు 5వ,తరగతి చదువుతున్న గనప అర్చన మొదటి స్థానం, వినయ్ కుమార్ రెండవ స్థానం, 6 తరగతి చదువుతున్న శ్రీలత రెండవ స్థానం, 9వ,తరగతి చదువుతున్న భరత్ రెడ్డి మూడవ స్థానాన్ని సాధించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, కరెస్పాండంట్ వెంకటయ్య ఉపాధ్యాయులు అభినందించారు.

## తాండూరులో క్రిస్మస్ వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

**తాండూరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు సమ ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి వెల్లడించారు. ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఐక్య క్రిస్మస్ వేడుకలను తాండూరు పట్టణ కేంద్రంలోని వైట్ ప్యాలెస్ లో తాండూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిస్ట్రిక్ సూపరింటెండెంట్ కే.జనార్ధన్, తాండూరు నియోజకవర్గ క్రైస్తవ మైనారిటీ అధ్యక్షులు కిరణ్, చర్చి పాస్టర్ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి హాజరై డిసెంబర్ నెల ప్రాముఖ్యతను తెలిపారు. ఏసుప్రభు సూచించిన మార్గాన ప్రతి ఒక్కరు నడుచుకోవాలని హితవు పలికారు. మరమ్మతులకు గురైన చర్చలకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి, పునర్నిర్మాణం చేయించడం జరుగుతుందని వెల్లడించారు. అధికారికంగా ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిస్ట్రిక్ సూపరింటెండెంట్ కే.జనార్ధన్, పాస్టర్లు ఆరాధన ప్రార్థనలు చేశారు. ఏసుప్రభు జన్మదిన సందేశాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు పాస్టర్లు పాల్గొన్నారు.

## మేడ్చల్ ప్రజావాణికి 94 ఫిర్యాదులు

### మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను ఇంఛార్జి డిఆర్ఓ శంకర్ కుమార్ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 94 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

### కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప దేవాలయ ధర్మకర్త మల్లారెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అయ్యప్ప దేవాలయ ధర్మకర్త రొండ మల్లారెడ్డి అన్నారు.సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామంలో అధికంగా పంటల సాగుచేసే రైతులు మర్కంటి లింగం,బాసుపల్లి భూపాల్ రెడ్డిలను అయ్యప్ప ఆలయంలో శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్.మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుంటేనే దేశం,సమాజం బాగుంటుందన్నారు. మనం తినే ప్రతీ మెతుకులో రైతుల కష్టం ఉంటుందని అలాంటి రైతుల అన్ని విధాల బాగుండాలని కాంక్షించారు.రైతును రాజుగా చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవి, పవన్, సంతోష్ రెడ్డి,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## విస్డం స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**వేములవాడ, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలోని విస్డం స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. క్రిస్మస్ సాంప్రదాయ దుస్తులు అలరించిన చిన్నారులు అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చిన్నారుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెన్నమనేని చందు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ

**వేములవాడ, డిసెంబరు 23 (నిఘా న్యూస్):** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి వారి క్షేత్రంలో సోమవారం కావడంతో భక్తజనసంద్రంగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులతో అలయం రద్దీగా మారింది. క్యూలైన్లు, ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. ఎటు చూసినా భక్తుల కోలాహలం నెలకొంది. స్వామి వారి దర్శనానికి దాదాపు మూడు గంటలు పట్టింది. ఆలయ ధర్మగుండం భక్తజన సందోహంగా మారింది. ధర్మగుండంలో పుణ్య స్నానాలాచరించిన భక్తులు రాజన్నను దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను కుటుంబ సమేతంగా చెల్లించి స్వామివారిని దర్శించుకున్నారు.ద

## క్రీడల్లో ఎస్సారైటీ విద్యార్థుల ప్రతిభ

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ఈ నెల 19, 20, 21 వ తేదీలలో కడప గవర్నమెంట్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, రాయలసీమ వ్యాయమ కళాశాల ప్రొద్దుటూరులో నిర్వహించిన పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నందు సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు బాలుర విభాగములో 200 మీటర్స్ రన్నింగ్ లో జె.విష్ణువర్ధన్ గోల్డ్ మెడల్, 100 మీటర్స్ రన్నింగ్ లో జె.విష్ణువర్ధన్, డి.నిరంజన్ కుమార్, ఎం.ఉమర్ హుస్సేన్, పి.వెంకట కిరణ్, 400 మీటర్స్ రన్నింగ్ విష్ణు వర్ధన్, నిరంజన్ కుమార్, వీర బ్రహ్మం, పి.వెంకట కిరణ్ కాంస్య పతకాలు, టేబుల్ టెన్నిస్ (డబుల్స్) రామ నరసింహులు, వెంకట రాముడు రన్నర్ అప్ గా మరియు బాలికల విభాగములో ఎన్. శశికళ ట్రిపుల్ జంప్ లో గోల్డ్ మెడల్, 400 మీటర్స్ రన్నింగ్ లో సిల్వర్ మెడల్, షార్ట్ ఫుట్ లో టి.గంగా ధరణి సిల్వర్ మెడల్ సాధించారని వివరించారు. ఈ సందర్భంగా క్రీడలలో ప్రతిభ కనిపరిచిన విద్యార్థిని విద్యార్థులను సోమవారం కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీర కల్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు అభినందించారు.

# అమిత్ షాను భర్తరఫ్ చేయాలి

**వలిగొండ, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,హోం మంత్రి 'అమిత్ షా'ను మంత్రి వర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,సీఐటీయు జిల్లా కమిటి సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సంఘాల మండల కమిటీల ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటాలను ప్రదర్శిస్తూ అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి, రాజ్యాంగం ప్రకారం గా జరిగిన ఎన్నికలలో గెలిచి, రాజ్యాంగంపై ప్రమాణం చేసి మంత్రి పదవిని చేపట్టి రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అవుతుందని, ఇది మతోన్మాద ధోరణికి, మనువాద ధోరణికి నిదర్శనమన్నారు. ఇలాంటి వ్యక్తి మంత్రి పదవికి అనర్హుడు అవుతాడని, అందుకని అమిత్ షాను మంత్రి పదవికి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. అదానీ సోలార్ విద్యుత్ కొనుగోలు విషయంలో దాదాపు 2500 కోట్ల రూపాయలు లంచాలు ఇచ్చారని

లంచం ఇచ్చిన అధానిని కేసు నుంచి రక్షించాలని ప్రయత్నం చేయడం బిజెపికి, కేంద్ర ప్రభుత్వానికే సిగ్గుచేటన్నారు. పార్లమెంట్లో ఆదాని పై జరుగుతున్న చర్చను పక్కదారి పట్టించడానికి అంబేద్కర్ ను అవమానించి ప్రజల దృష్టిని మళ్లించారు. బిజెపికి, బిజెపి వెనకాల నున్న మనువాద ఆరెస్సెస్ కు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అనేకసార్లు అవమాన పరిచారు. దానికి కొనసాగింపుగానే నేడు అదానిపై చర్చను పార్లమెంట్లో జరగకుండా ఉండడానికి అంబేద్కర్ ను అవమానించారని అన్నారు. దీంతో దేశవ్యాప్తంగా నిరసన సెగలు ఎదురుకాగా నేడు పార్లమెంట్ సభ్యులపై దాడికి దిగారని ఒక కొత్త డ్రామాను లేవనెత్తి మళ్లీ అసలైన ప్రజల సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం పార్లమెంట్ వ్యవస్థకే విఘాతం కలిగించడం అవుతుందని, ఇది నీచమైన రాజకీయమని విమర్శించారు. పార్లమెంట్లో ప్రజల సమస్యలపై చర్చించాల్సింది పోయి ఇలాంటి డ్రామాలకు తీరదీస్తున్న అమిత్ షా కేంద్రమంత్రికి అనర్హుడు అవుతాడు. అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఆయన లేవనెత్తుతున్న డ్రామాలను ప్రజలంతా ముక్త కంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మొగిలిపాక గోపాల్,మెరుగు వెంకటేశం,వాకిటి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,కొండే కిష్టయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు ద్యానబోయిన యాదగిరి,చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గర్దాసు నరసింహ, గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పలుసం స్వామి, కెవిపిఎస్ మండల నాయకులు వేముల లక్ష్మయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్,నాయకులు సాయి వరుణ్ వేముల శివమణి బొడ్డు సాయి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ ఉట్కూరు మండలంలోని తిప్రస్పల్లి మల్లేపల్లి గ్రామాలను ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్ ఆయా గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్నారు.

*–నారాయణపేట, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):*

## ఘనంగా మల్లన్న పట్నాలు

### హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

**జగిత్యాల, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ కోరే గంగమల్లు స్వగృహం లో మల్లన్న పట్నాలు కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

### హాజరైన ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

**ఉప్పల్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** చర్లపల్లిలో నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి ఈనెల 28న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు సంబంధించి సంబంధిత రైల్వే పోలీసులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సభ ఏర్పాట్లు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యేఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, తాడూరి శ్రీనివాస్, జీఎచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ శివ కుమార్, రైల్వే కన్స్ట్రక్షన్ సీఈ సుబ్రహ్మణ్యం, ఏ డి ఆర్ ఎం గోపాల్, డిఎస్ రామారావు, కీసర ఆర్డీఓ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గీతం పాలక మండలిలో మహిళా సభ్యుల చేరిక

**పటాన్ చెరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** గాంధీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ (గీతం) పాలక మండలి సభ్యులుగా ఇద్దరు ప్రముఖ మహిళలు జస్టిస్ కె.విజయలక్ష్మి, పద్మజ చుండూరు చేరినట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యూహాత్మక చర్య విశ్వవిద్యాలయం వైవిధ్యం, మహిళా ప్రాతినిధ్యం, దాని నాయకత్వ నిర్మాణంలో చేర్చడం పట్ల అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతోంది. గవర్నింగ్ బాడీ సమావేశంలో కొత్త సభ్యులకు గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ ఘనస్వాగతం పలికారు. 'జస్టిస్ లక్ష్మి, పద్మజలు బోర్డులో ఉండటం గౌరవంగా భావిస్తున్నాం. వారి ఉనికి నిస్సందేహంగా మా విశ్వవిద్యాలయం నిర్ణయాత్మక ప్రక్రియను సుసంపన్నం చేస్తుంది. ప్రపంచ స్థాయి విద్యను అందించే మా మిషన్ కు దోహదం చేస్తుంది' అని ఆయన వ్యాఖ్యానించారు.

## అంధకారంలో తిరుమల నగర్

### ఫోన్ లిఫ్ట్ చేయని విద్యుత్ ఏఈ, సిబ్బంది

**అంబర్ పేట, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** అంబర్ పేట తిరుమలనగర్ లో స్ట్రీట్ లైట్లు వెలగక రాత్రుళ్ళు కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. రెండు నెలల క్రితం కాలనీలోని స్ట్రీట్ లైట్లు పాడైపోయి రాత్రిళ్ళు అంధకారం నెలకొంటుందని స్థానికులు తెలిపారు. చీకట్లో రాకపోకలు సాగించడం ఇబ్బందిగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ సమస్య పై జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఏఈ సౌమ్యకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో నెలల తరబడి కాలనీలో అంధకారం నెలకొని ఉందని, ఫోన్ చేసిన ఏఈ లిఫ్ట్ చేయడం లేదని తమ సమస్యను వినడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

### నిఘా ఎఫెక్ట్.. ప్రభుత్వ స్థలంలోని స్క్రాప్ దుకాణం తొలగింపు

**అంబర్ పేట, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** గోల్నాక బ్రిడ్జ్ వద్ద హుస్సేన్ సాగర్ వరద నీటి కాలువను అనుకొని ప్రభుత్వ స్థలంలో కొనసాగుతున్న స్క్రాప్ దుకాణాన్ని జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 సిబ్బంది సోమవారం తొలగించారు. గోల్నాక బ్రిడ్జ్ వద్ద ప్రభుత్వ భూమి కబ్జా అనే శీర్షికతో నిఘా తెలుగు జాతీయ దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలతలు వెంటనే సిబ్బందిని అక్కడికి పంపించారు. అధికారుల ఆదేశానుసారం సిబ్బంది బ్రిడ్జి ఆనుకొని ప్రభుత్వ స్థలంలో కొనసాగుతున్న స్క్రాప్ దుకాణానికి సంబంధించిన సామాగ్రిని వాహనంలో తరలించారు. భవిష్యత్తులో ఆ స్థలంలో స్క్రాప్ సామాగ్రిని పెడితే చర్యలు తప్పవని జిహెచ్ఎంసి అధికారులు హెచ్చరించారు.

## భూమి లేని పేదలకు.. ఒకే దఫా ఆర్థిక సాయం అందించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి తాటి

**ఖమ్మం, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** భూమిలేని నిరుపేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.12వేల ఆర్థిక సాయాన్ని ఒకే దఫా అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రకృతి విపత్తులు జాతీయ ఉపాధి హామీ పథకం సరైన రీతిలో అమలు కాకపోవడం తదితర కారణాలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం సోమవారం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తాటి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో జాప్యం చేసిందని ఇప్పుడు కూడా మొదటి దఫా ఆరువేలను డిసెంబర్ 28న ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారని అలా కాకుండా ఒకే దఫా రూ.12వేలు జమ చేయడం వల్ల పేదలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు.ఈ పథకం లబ్దిదారుల ఎంపికకు సంబంధించి ఇంత వరకు విధి విధానాలను రూపొందించలేదని వెంటనే విధి విధానాలను రూపొందించి పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వృద్ధాప్య పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చెప్పినప్పటికీ ఏడాది గడిచిన దానిని ఇంత వరకు పెంచలేదని

దానిని కూడా కనీసం జనవరి మాసం నుంచి పింఛన్లను పెంపుదల చేయాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో ఒకట్రెండు మినహా మిగిలిన వాటి విషయంలో తీవ్ర జాప్యం చేస్తుందని కొన్నింటి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని తాటి ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని తాటి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పగిళ్ల వీరభద్రం, వీరబాబు, చీనా,రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సర్వశిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** 13 రోజులుగా సమ్మె చేస్తున్న సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. సమ్మెను పరిష్కరించకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యంగా విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఆయన తెలిపారు.కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు సోమవారం సిపిఐ పక్షాన పూర్తి మద్దతు తెలిపారు.ఆందోళన చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని కాని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించడం తగదన్నారు.ముఖ్యమంత్రి తక్షణం జోక్యం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని సురేష్ డిమాండ్ చేశారు.సర్వ శిక్షా ఉద్యోగుల శ్రమ దోపిడీ జరుగుతుందని వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని లేదంటే వేతన సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్న ప్రభుత్వం కస్తూర్భా,సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను ఎందుకు

పరిష్కరించడం లేదని ప్రశ్నించారు.మద్దతు తెలిపిన వారిలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు,సిపిఐ నాయకులు నంబూరి శంకర్రావు ఉన్నారు.

## సొంత నిధులతో.. కాలనీకి వెళ్లే దారికి మరమ్మత్తులు

**పటన్ చెరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** సంగారెడ్డి హైవే 65 అనుకోని ఉన్న మైల్ స్టోన్ హొటల్ ప్రక్కనుండి శ్రీ విజ్ఞాన్ కాలనీ వెళ్లే దారి మొత్తం గుంతల ఏర్పడడం వల్ల కాలనీవాసులకు రాక పోకలకు ఇబ్బంది కలుగుతుందని కాలనీ వాసులు అందరూ కలిసి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరిని కలిసి కాలనీ దారిని మరమ్మతులు చేయించాలని కోరడం జరిగింది. జిల్లా అధ్యక్షులు గోదావరి, కాలనీవాసులు ఇబ్బందిని గుర్తించి తక్షణమే స్పందించి తన సొంత ఖర్చులతో కాలనీ దారిని మొరం పోయించి దారిని చదును చేయించడం జరిగింది. విజ్ఞాన్ కాలనీ సభ్యులు గోదావరికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు గోదావరి, మరమ్మత్తుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజు కసినివాసు జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ శివంగుల నాగరాజు గిరిధర్ కాలనీవాసులు జయపాల్ రెడ్డి, దుర్గం శ్రీనివాస్ సంతోష్ తిరుమల్, రాములు అంజిరెడ్డి, ప్రభు చారి ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన కలెక్టర్

**బెల్లంకొండ, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆదివారం కన్స్యూమర్స్ డే సందర్భంగా ముందుగా నిర్వహించిన కార్యక్రమంలో బహుమతుల ప్రధానోత్సవం, నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ కుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బండారు కళ్యాణికి వర్చువల్ హియరింగ్ ఆండ్ డిజిటల్ యా క్సెస్ టు కన్స్యూమర్ జస్టీస్ అనే అంశంపై వ్రాసిన, వ్యాస రచన పోటీలలో ప్రథమ బహుమతి సాధించారు. అలాగే



ప్రథమ సంవత్సర విద్యార్థిని షేక్ అఫ్రిన్ కు, వక్తృత్వం నందు తృతీయ బహుమతి గెలుచుకోవడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి, విద్యార్థునులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలను స్వీకరించారు. ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు బహుమతులు రావడం చాలా సంతోషంగా ఉందని, ఇలా ఎక్కువమంది విద్యార్థులు తయారయ్యేలా విద్యార్థులను, ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సభల పోస్టర్ ఆవిష్కరణ

**వలిగొండ, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ చే నిర్వహించారు. సమావేశాలలో విద్య వైజ్ఞానిక రంగాలలో అర్థవంతమైన చర్చ జరుగుతుందని కావున సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా టీఎస్ యుటిఎఫ్ కోశాధికారి బొమ్మగాని ముత్యాలు మాట్లాడుతూ ఈ మహాసభలలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రముఖ విద్యవేత్త ప్రొఫెసర్ నాగేశ్వర్ విద్య కమిషన్ చైర్మన్ అకునూరి మురళీ పాల్గొంటారని ఈ సమావేశంలో రాజ్యాంగ సవాళ్లు, ప్రభుత్వ విద్య రంగం దాని సవాళ్లు మొదలైన అంశాల గురించి చర్చ జరుగుతుందని కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు అనిత ప్రధాన కార్యదర్శి స్.వెంకటేశ్వర్లు నాయకులు కనకదుర్గ, ఏ.శ్రీనివాస్, టీ.భిక్షపతి, కె.వెంకటయ్య, కె.సైదారెడ్డి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గలత

**శంషాబాద్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గలత క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గలత ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. ఏసుప్రభుజన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుప్రభు దీవెనలు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం నింపాలని, ఇంటింటా ఆనందపు కాంతులు వెదజల్లుతూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారం

**నారాయణపేట, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్సిక్తపట్నాయక్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి కలెక్టర్ సిక్త పట్నాయక్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 21 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ శాలం, ఆర్డీవో రామచందర్, ఏవో జయసుధ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు వ్యాఖ్యలను ఆచరించాలి

### జవహర్ నగర్ లో వైభవంగా క్రిస్మస్ వేడుకలు



**జవహర్ నగర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** క్రీస్తు పుట్టినరోజు మనకెంతో శుభదినమని, ధర్మబద్ధంలో నడుచుకోవాలని క్రీస్తు చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పాస్టర్ ఆచారి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ లోని యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో సోమవారం అంగరంగ వైభంగా క్రీస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఆచారి మాట్లాడుతూ క్రీస్మస్ ఉత్సవాల్లో భాగంగా పేదలకు ధాన ధర్మాలు చేయాలని అన్నారు. ధర్మరక్షణలో నుడచుకునేవారికి దేవుడు అండగా ఉంటారని, ప్రకృతి సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీయా ఫ్యామిలి రాము, సత్యమోహన్ రావు, రూత్మేరి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ లో.. నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే సత్యం

**కరీంనగర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** గంగాధర బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నీటి సమస్య ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే స్పందించి బోర్వెల్ పంపించి బోర్ వేయించిన ఎమ్మెల్యే సత్యం సోమవారం బోర్ మోటార్ ను ప్రారంభించి విద్యార్థుల నీటి సమస్య తీర్చారు. అనంతరం విద్యార్థులు, అధ్యపకులతో మాట్లాడి హాస్టల్ పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు గురుకుల హాస్టళ్లను నిర్వీర్యం చేసారని నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ మెరుగుకోసం పాటు పడతామని, హాస్టళ్లలో ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్, వొడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనకయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో దీర్ఘకాల సమస్యలు పరిష్కరించండి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ శ్రవణ్ కుమార్

**మల్కాజిగిరి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ పరిధి సఫిలగూడ నుండి నేరేడ్మెట్ వరకు రోడ్డు మధ్యలో డివైడర్లు వేసే పరిశీలన చెయ్యాలని కార్పొరేటర్ కోరారు. ఓల్డ్ నేరెడ్ మెట్ మూడు గుళ్ళు వద్ద ఉన్న అంబేద్కర్ భవన్ పై రెండో అంతస్తు నిర్మించాలని కోరారు. ఆగిపోయిన 600 ఎంఎం డయ స్టోర్మ్ వాటర్ డ్రైన్ ను ఓల్డ్ నేరెడ్ మేట్ వరకు రోడ్డు పొడుగునా పొదిగించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమ అనంతరం సంబధిత అధికారులతో వెళ్లి సమస్యలను పరిశీలించారు. సాయినాథ్ పురం నుండి ఏఎస్ రావు నగర్ వరకు పోయే దారిలో బిటీ రోడ్డు పునారిద్దరించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి, నందు యాదవ, మురళి గౌడ, సంతోష్, కరెంటు శ్రీను, బళ్లారి అశోక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రజక రిజర్వేషన్ సమితి గోడపత్రిక ఆవిష్కరణ

**జవహర్ నగర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3 వ మహాసభలు జనగామ పట్టణంలో ఎన్ ఎమ్ ఆర్ పంక్షన్ హాల్లో ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర మూడవ మహాసభ వాల్ పోస్టర్ ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్, దోబీ ఘాట్ చాకలి ఐలమ్మ కాలనీలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, తెలంగాణ రిజర్వేషన్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబ రాజ్ కుమార్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి రాజ్ కుమార్ కాప్రా మండల అధ్యక్షులు కొత్తపేట క్రాంతి కుమార్ సిహెచ్ యాదగిరి పొలాస సాయికుమార్, సాంబరాజు బాలరాజు, అలుగునూరు సుభాష్, సత్తయ్య, సిద్దయ్య, సిహెచ్ కృష్ణ, కొన్ని స్వామి, రుద్రాక్ష సత్యనారాయణ, ఇ.రాజు మహిళలు కనకమ్మ, బుచ్చమ్మ, కనక లక్ష్మి, కవిత, లక్ష్మి,దివ్య వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మేడిపల్లి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** పి ఎం సి కార్పొరేషన్ పరిధిలో 11 కె.వి నిర్వహణ, డి టి ఆర్ మెరుగుదల పనుల కారణంగా నేడు మంగళవారం కొన్ని ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం కలుగును. 11 కె.వి.ధరణి ఫీడర్‌లో మధ్యాహ్నం 12 గంటల నుండి 01:30 వరకు, 33/11 కె.వి.పి అండ్ టి కాలనీ ఎస్.ఎస్.కవర్ చేయబడిన ప్రాంతాలు: సాయి హిల్స్ కాలనీ, పి అండ్ టి కాలనీ, శ్రీనివాస నగర్, వినాయక నగర్, సంపూర్ణ కాలనీ మెయిన్ రోడ్, సాయి రామ్ నగర్ కాలనీ, క్రాంతి కాలనీ, గ్రీన్ ల్యాండ్స్ కాలనీ, పంచవటి కాలనీ రోడ్ నెం.1,2,3, విహారిక కాలనీ రోడ్ నెం.1,2,3,4,5, కాకతీయ నగర్ కాలనీ, ధరణి కాలనీలలో. మధ్యాహ్నం 2 గంటల నుండి 03:30 వరకు 11 కెవి కెనరా నగర్ ఫీడర్ నుండి 33/11కెవి పి అండ్ టి కాలనీ ఎస్-ఎస్.కవర్ చేయబడిన ప్రాంతాలు: మారుతీ నగర్, పి అండ్ టి కాలనీ, ప్రశాంత్ నగర్ రోడ్ నెం 1, ఓం విహార్ కాలనీలో కొంత భాగం అంతరాయము కలుగునని వి.ప్రదీప్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

## రమణ మహర్షి స్కూల్ లో విద్యా సామాగ్రి పంపిణీ

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 23 (నిఘాన్యూస్):** కొర్రపాడు రోడ్డు లోని రమణ మహర్షి పాఠశాలలో సోమవారం క్రీడా సామగ్రిని ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన సుద్ధపల్లి శివ రాజ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భార్య సుద్దపల్లి సుభాషిణి, కొడుకులు హర్ష వర్ధన్, కృష్ణ చైతన్య కోడళ్ళు లావణ్య, ప్రణవి, మనవళ్ళు సిద్ధి అక్షిత్, హెయాన్స్ మహాన్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు అట్టలు పెన్నులు వితరణ చేశారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతు సంక్షేమం

### జహీరాబాద్ ఎంపీ.సురేష్ షట్కర్

**సంగారెడ్డి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సంక్షేమం నిరంతరం కృషి చేస్తుందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ అన్నారు.సోమవారం పి ఏస్ అర్ గార్డెన్ వో మాజీ ప్రధాని చరణ్ సింగ్ చౌదరి జన్మదిన సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎంపి సురేష్ షట్కర్, టిజిఐసీసీ చైర్మన్ నిర్మల హజరయ్యారు. రైతుల నుద్దేశి%శీ%చి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేస్తుందని తెలిపారు. మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్సవం జరుపు కోవటం సంతోష కారమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం సమర్థంగా పనిచేస్తోందని తెలిపారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులకు విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, ఇతర రాయితీలు ఆపివేశారనన్నారు. నేడు రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలు అందిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండు లక్షల వరకు రుణమాఫీ, రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలు, నీటి ఉపకరణాలు అందిస్తున్నదని పేర్కొన్నారు.అంతేకాక, రైతులకు ఆరోగ్య కార్డులు అందించి కార్పొరేట్ వైద్య సేవలు ఉచితంగా కల్పించే చర్యలు చేపడతామని సూచించారు. అనంతరం టిజజీఐసిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి మరింత బలమైన చర్యలు అవసరమని, ఉచిత వైద్య సేవలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందుకు తగిన కార్యాచరణ చేపట్టేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతామని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 20 మంది ఆదర్శ రైతులను ఎంపీ సురేష్ శెట్టకర్, టిజజీ ఐసిసి చైర్మన్, అదనపు కలెక్టర్, చంద్రశేఖర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జెడి ఎంఎల్ఎస్ బండారి వసంతకుమారి, మంజీరా సమాఖ్య రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నమూనా పనులు ప్రారంభం

**అశ్వారావుపేట, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సోమవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ ప్రతి మండల కేంద్రంలో ఒక మోడల్ హౌస్ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు పట్టణంలో మోడల్‌హౌస్ కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పేదల పాలిట వరంగా రాష్ట్రం లో ఏర్పడిన మన ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల గురించీ ఆలోచిస్తుందని,సొంతింటి కలని నిజం చేయటానికి వారి ఆశను నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా త్వరలోనే ఈ నియోజకవర్గానికి 3,500 ల ఇండ్లు నిర్మించి పేదలకు అందిస్తామన్నారు అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు షరతులు లేవని లబ్ధిదారులు వారి ఆర్థిక వెసులుబాటును బట్టి నిర్మించుకోవచ్చన్నారు. ఈ ఇందిరమ్మరాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతుందన్నారు. ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని ఆయన నియోజకవర్గ ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ వేముల భారతి, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వఅధికారులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ బాధితులకు.. టిడిఆర్ బాండ్లు అందజేసిన ఎమ్మెల్యే

**తిరుపతి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** మాస్టర్ ప్లాన్ రోడ్డుల కారణంగా భూమి కోల్పోయిన అర్హులకు ఫిబ్రవరి నాటికి టిడిఆర్ బాండ్లు మంజూరైయ్యేలా చూస్తామని ఎమ్మల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే తమ సొంత భూముల విలువ పెంచుకునేందుకు మాస్టర్ ప్లాన్ రోడ్డుల పేరిట నిధులు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. తిమ్మినాయుడు పాలెం పరిధిలోని తిరుమలరెడ్డినగర్ సచివాలయం ఆవరణలో రెవెన్యూ సదస్సు సోమవారం ఉదయం జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతోపాటు తహశిల్దార్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. 50వ డివిజన్ కు సంబంధించిన రెవెన్యూ సమస్యలను తెలుగుదేశం, జనసేన నాయకులు సదస్సు దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాల ప్రక్షాళనను తిరుమల నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్డల పేరుతో మాజీ ఎమ్మెల్యే రేట్లు పెంచుకుని తనకు కావాల్సిన వారికి మాత్రమే టిడిఆర్ బాండ్లు జారీ చేసి దోచుకున్నారని ఆయన విమర్శించారు. టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపిస్తోందని ఆయన చెప్పారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు కారణంగా భూమి కోల్పోయిన వారికి ఫిబ్రవరి నాటికి టిడిఆర్ బాండ్లు అందించినున్నట్లు ఆయన తెలిపారు. తిమ్మినాయుడుపాలెం హరిజనవాడ స్మశాన వాటిక సమస్య పరిష్కారానికి అటవీ భూమికి ప్రత్యామ్నాయ భూమి ఇచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. 22ఏ సమస్య ను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన కోరారు. పాన్ చెరువు ఆక్రమణలను తొలగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, క్లస్టర్ ఇన్చార్జీలు బిజి కృష్ణయాదవ్, పులుగోరు మురళీ, శ్రీధర్ వర్మ, వెంకటరత్నం, మన్యం శ్రీనివాసులు, కార్పోరేటర్లు అనిల్,రాధా రెడ్డి,అన్నా అనిత, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, రాధా, చందన, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల పై కౌన్సిలర్ పెత్తనమేంది..!

### మహిళా సంఘం నాయకురాలు అక్కల జ్యోతి ఆగ్రహం

**పెబ్బేరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలో రెండో వార్డు కౌన్సిలర్ అక్కమ్మ మహిళా సంఘాలపై మితిమీరిన ఆగడాలు చేస్తూ మహిళలను గందరగోళానికి గురిచేస్తుందని మహిళా సంఘం నాయకురాలు అక్కల జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకులతో కలిసి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలో 10 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాన్ని వెంచర్ కు బాటలేదని వారితో కుమ్మక్కై మహిళా సంఘాన్ని మున్సిపాలిటీ అనుమతి లేకుండా కౌన్సిలర్ అక్కమ్మ కూల కొట్టిందని ఆమెపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. ఇటీవల పెబ్బేరు పట్టణంలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన బాధితులకు స్తల సేకరణలో భాగంగా మున్సిపల్ కి సంబంధించిన కొంత పార్కును తొలగించారని ఆ విషయంలో మున్సిపల్ చైర్మన్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అక్కమ్మ డిమాండ్ చేసింది,మరి ఆమె మహిళా సంఘాన్ని పడగొడితే కేసు చేయరా అని డిమాండ్ చేశారు.మహిళా సంఘం సంఘం భవనం కూలగొట్టిన కౌన్సిలర్ అక్కమ్మ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోతే మున్సిపాలిటీ పరిధిలోని మహిళల ధర్నాలు చేస్తామని అదేవిధంగా రానున్న కౌన్సిల్ ఎన్నికల్లో ఆమె పోటీ చేసిన వార్డులో మహిళలందరూ కలిసి ఆమెకు వ్యతిరేకంగా ఆమె చేసిన అవినీతి అక్రమాలు మోసాలు అన్ని ప్రజలకు వివరించి ఆమెను ఓడిస్తామన్నారు. పెబ్బేరు అంబేద్కర్ మహిళా సంఘం నాలుగు నెలల కింద ఎన్నికలు జరిగితే అక్కమ్మ పోయి ఆ సంఘాన్ని తొలగించారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పద్ధతి ప్రకారం రెండేళ్లకోసారి ఎన్నికలు జరగాల్సి ఉండగా కౌన్సిలర్ అక్కమ్మ ఆమె రాజకీయ లబ్ధి కోసం ఆమె వెంట ఉండే కార్యకర్తలను సంఘాలకు నియమిస్తుందని అన్నారు. దీంతోపాటు మహిళా సంఘాలలో కొంతమంది రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారని మా మహిళా సంఘాలపై జోక్యం చేసుకుంటే రానున్న ఎన్నికల్లో వారికి మహిళలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.కార్యక్రమంలో మహిళా సంఘం ప్రదాన కార్యదర్శి బొజ్జమ్మ,కవిత,కథలమ్మ,పత్తిరెడ్డి పార్వతి, మహేశ్వరమ్మ ,నస్రిన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండువగా అరసవిల్లి రథసప్తమి వేడుకలు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబరు 23 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అరసవిల్లి రథసప్తమి రాష్ట్ర పండుగ వేడుకలు కోలాహలంగా జరిపి రాష్ట్ర స్థాయి పండుగలా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే అరసవిల్లి రథసప్తమి రాష్ట్ర పండుగ వేడుకలు జరుపుకోవడానికి ఉత్తర్వులు జారీ చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.జిల్లా కలక్టరెట్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై మంత్రి,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,ఎస్పి కె వి మహేశ్వర రెడ్డి,జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శ్రీకాకుళం,నరసన్నపేట ఎమ్మెల్యే గొండు శంకర్,బగ్గ రమణమూర్తితో కలసి సమీక్షించారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ముందుగా రథసప్తమి వేడుకలకు సంబందించి చేపట్టనున్న పనులపై నివేదిక సమర్పించారు. మంత్రి మాట్లాడుతూ స్వామి వారికి పట్టు వస్త్రాలు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు చేతులపై అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రథసప్తమికి రెండు రోజుల ముందునుండే కార్యక్రమాలు నిర్వహించాలని, ఆలయానికి రంగులు వేయాలన్నారు. డిసిఎంఎస్ కార్యాలయం నుండి మూడు లైన్లలో దర్శనానికి ఏర్పాటు చేయాలని, ప్రతీ పాస్ పై క్యూఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండాలని ఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ అప్పారావు, ఆర్ డి ఓ సాయి ప్రత్యూష, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి.మీనాక్షి సంబంధిత శాఖల అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే రెవిన్యూ సదస్సుల లక్ష్యం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం మండలం,అర్కటవేముల గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన ఆయన ప్రజల నుండి భూసమస్యల మీద వచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం గ్రామ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసింది ప్రజల సమస్యలను పరిష్కరించేందుకేనని గత ప్రభుత్వ హయాంలో భూములను ఆక్రమించి సర్వే నంబర్లు అవకతవకలు జరిపించారని, వాటన్నిటినీ కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రిచంద్రబాబుదేనని ప్రశాంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌వెంకటసుబ్బయ్యకందుకూరి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, మండల ఆయా శాఖలా అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివోహం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా సోమవారం నక్కలదిన్నె గ్రామానికి చెందిన పాలగిరి యల్లారెడ్డి, భార్య సుబ్బమ్మ, కుమారుడు సతీష్ రెడ్డి, కోడలు కీర్తి, మనమడు సాత్విక్ రెడ్డి, పట్టణంలోని మోడంపల్లె గ్రామానికి చెందిన ఇరగంరెడ్డి సిద్దారెడ్డి, భార్య శకుంతల కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా శివోహం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు గత మూడు సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం తరపున తాము ఈ అన్నప్రసాద సేవ నిర్వహిస్తున్నామని, ప్రజల స్పందన, సహకారం మరువలేనిద్నునారు. శివోహం వారి సేవలు నిరాటంకంగా కొనసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన నారా భువనేశ్వరి

**పలమనేరు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** వీ.కోట అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటుచేసిన సుజలాం వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి విచ్చేశారు. ఈ సందర్భంగా పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి, మండల టిడిపి నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన, చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. అనంతరం నారా భువనేశ్వరి మహిళల కోసం చంద్రబాబు తీసుకొస్తున్న సంస్కరణల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పలమనేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్,ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, సీనియర్ నాయకులు చౌడప్ప, రాంబాబు, తెలుగు యువత నాయకులు ధీరజ్, శబరీష్, సతీష్, అమర, గజేంద్ర లతో పాటు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా పానుగంటి

**దమ్మపేట, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** స్థానిక మండల కేంద్రం లో గల నల్లకుంట గ్రామ శివారు దార తాతరావు పామ్ ఆయిల్ తోటలోగౌడ సంక్షేమ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు, అనంతరం సంఘం నూతన అధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన దమ్మపేట మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచ్ పానుగంటి సత్యం కుమారుడు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ ని సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పానుగంటి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తనకి ఈ అవకాశం కలిపించిన ప్రతి ఒక్క గౌడ సంక్షేమ సంఘం సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా కుల పెద్దలు సంఘము స్థాపించి ఇరవై సంవత్సరాలు పూర్తి అయ్యింది అని, సంఘము ఆధ్వర్యంలో ఇప్పటి వరుకు చాలా సేవ కార్యక్రమాలు నిర్వహించాము అని, తమ సంఘం ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు శవపెటిక (ఫ్రీజర్ బాక్స్ ), సీమెంట్ బల్లలు, పిల్లలకు బుక్స్ పంపిణి, కుట్టు మిషన్లు నేర్పించడం, తమ సంఘం సభ్యుల కుమార్తె వివాహానికి పసుపు కుంకుమ కింద ఇరవై వేల సహాయం, సభ్యుని కుటుంబం లో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు పది వేల రూపాయల ఆర్థిక సహాయం, సభ్యునికి ప్రమాదం గురి అయితే పది వేల రూపాయలు వరుకు ఆర్థిక సహాయం చేస్తాము అని, మునుముందు ఇంకా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తాం అన్నారు. సంఘం బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను అని ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి నూతన అధ్యక్షుడు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### సిఎస్ఐ ఫాస్టేట్ క్యాలెండర్ ఆవిష్కరణ

### ఫాస్ట్ రేట్ కార్యదర్శి డాక్టర్ వై ప్రవీణ్

**తిరుపతి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** స్థానిక కుర్ర కాలువ లోని సి.ఎస్.ఐ చర్చి నందు తిరుపతి ఫాస్ట్ రేట్లు గల తిరుపతి మంగలి పట్టు,చెర్లోపల్లి, కరకంబాడి, కుర్రకాలువ కరకంబాడిచర్చిల సంయుక్త సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.ఎస్.ఐ.తిరుపతి ఫాస్ట్రేట్ కార్యదర్శి ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెలలో కుర్రకాలువ సిఎస్ఐ చర్చి నిర్మాణం పూర్తవ

## వార్షిక నివేదికను వెల్లడించిన రాచకొండ సీపి

### ఈ సంవత్సరం నాలుగు శాతం పెరిగిన క్రైమ్ రేట్

**ఉప్పల్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** బాధితులకు బాసటగా ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని, నేరస్తులకు గుబులు పుట్టేలా ఉంటుందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2024 సంవత్సర వార్షిక నివేదికను ఉప్పల్ ఎస్‌విఎం గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వివరాలు వెల్లడించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది మొత్తం 4శాతం క్రైమ్ రేట్ పెరిగిందని వెల్లడించారు.మల్కాజిరి జోన్ పరిధిలో 2024లో 24589 పిటిషన్స్ వచ్చాయని, అందులో 24424 డిస్పాస్డ్ అయ్యాయని, ఎఫ్ఎఆర్‌లు 11134 నమోదు కాగా అందులో 8890 కేసులు డిస్పాస్డ్ అయినట్లు తెలిపారు. కేసులు నమోదు అయినవి 1501,నాన్ బెయిలబుల్ వారెంట్ 2096 కేసులు నమోదయ్యాయని, మల్కాజిరి జోన్‌లో కమ్యూనిటీ సీసీ టీవీ లు 4811 ఉన్నాయన్నారు. వార్షిక నివేదికలో వెల్లడించిన మల్కాజిరి జోన్ క్రైమ్ వివరాలు జోరో ఎఫ్ఎఆర్స్ –43,డయల్ 100 కాల్స్ కు వచ్చినవి ం 97445,ఈ పెట్టీ కేసులు బుక్డ్ – 23138,పాయింట్ బుక్స్ విసిటెడ్ 362539 ఫ్యామిలీ కౌన్సెలింగ్ – 1513, సైబర్ క్రైమ్ కేసులు –1025,ఈ పెట్టీ కేసులు డిస్పాస్డ్ : 14507,ఎంఓ క్రిమినల్స్ చెక్డ్ : 8065 మీ సేవ కేసులు – 25582 నమోదైనట్లు వెల్లడించారు.

**ఈ ఏడాది 253 డ్రగ్స్ కేసులు నమోదు : సీపీ**

ఈ ఏడాది 253 డ్రగ్స్ కేసులు నమోదు చేసినట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు. డ్రగ్స్ కేసుల్లో 521 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం రూ.88కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను సీజ్ చేయడంతో పాటు 30మందికి జీవిత ఖైదు విధించినట్లు స్పష్టం చేశారు.లోక్ అధాలత్ లో 11 వేలకుపైగా కేసులను పరిష్కరించినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు

## ఫోర్త్ సిటీలో భూ నిర్వాసితులకు పట్టాలు

### మహేశ్వరం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**పహాడీషరీఫ్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ఫార్మాసిటీలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ కుందుకూరు మండలం మీరాన్ పేట గ్రామానికి చెందిన దాదాపు 100మంది రైతులు, కెఎల్ఆర్‌ను కలిశారు. 112 సర్వేనంబర్ లో 844ఎకరాల భూమిని టీజీఐఐసీ తీసుకుని 86 ఎకరాలకు ఇంకా పరిహారం ఇవ్వలేదని బాధితులు వాపోయారు. దీనిపై కిచ్చెన్న మాట్లాడుతూ అసైన్డ్ భూములు కోల్పోయిన బడుగు, బలహీన వర్గాలకు ప్లాట్ల సర్టిఫికేట్లు, నష్టపరిహారం ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా కర్షకులందరికీ పరిహారం, ప్లాట్లు వీలైనంత త్వరగా ఇప్పిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి, కృష్ణా నాయక్, ఏనుగు జంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, కంబాలపల్లి మథన్ పాల్ రెడ్డి, దేరంగుల నర్సింహా, బోడ బాల్ రాజ్, పీ.శంకర్, జంగయ్య, డి.విష్ణు సహా పలువురు కాంగ్రెస్, రైతు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జిఎస్ఎల్ గ్రాడ్యుయేషన్ డే

### హాజరైన ఎంపీ పురంధేశ్వరి, ఎమ్మెల్యే బలరామకృష్ణ

**కోరుకొండ, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** దేశం రాష్ట్రం అభివృద్ధి చెందడంలో విద్య వైద్యం వ్యవసాయం కీలకమని రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజం,వైద్య విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. వైద్య విద్యను అభ్యసించి, వైద్య పట్టాలు పొంది ఆయా ప్రాంతాల్లో సేవలు అందించడం ద్వారా ఆరోగ్యకర సమాజానికి యువ డాక్టర్లు దోహదపడాలని ఎమ్మెల్యే సూచించారు. సోమవారం రాజానగరం జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిలు పాల్గొన్నారు. ఎంపితో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ నిర్వాహకులు ఎంపీ ఎమ్మెల్యేలను సత్కరించారు.

# ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి

- కొంపల్లిలో ట్రస్మా సర్వసభ్య సమావేశం
- జనవరి 8న నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం
- 26 జిల్లాల నుండి 1600 మంది సభ్యుల హాజరు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** హైదరాబాద్‌లోని కొంపల్లి ఏఎంఆర్ గార్డెన్ లో ఆదివారం ట్రస్మా ఆత్మీయుల సమ్మేళనం నిర్వహించారు.ఈ సమ్మేళనంలో 1600లకు పైగా ప్రాథమిక సభ్యులు 26జిల్లాల నుంచి హాజరయ్యారు. ఈ సమావేశంలో యాదగిరి శేఖర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభకు అధ్యక్షుడిగా ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన శివరాత్రి యాదగిరి, స్టేట్ కన్వీనర్ గా ఉన్న ఐ వి రమణారావు,స్పోక్స్ పర్సన్ గా ఉన్న జై సింహ గౌడ్, ఫౌండర్ ప్రెసిడెంట్ గా ఉన్న వీరన్న రాష్ట్ర జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ట్రస్మా సంఘంలో గత అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఏర్పడ్డ సంక్షోభం నుంచి ట్రస్మాను గట్టెక్కించేందుకు తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఈ జనరల్ మీటింగ్ నే జనరల్ బాడీ మీటింగ్ గా ఆమోదించారు.

సభ తీర్మానాలలో అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఐవి రమణ రావు, కోశాధికారిగా జై సింహ గౌడ్ లను ప్రతిపాదిస్తూ సభ ముందించిన తీర్మానానికి ఏకగ్రీవ మద్దతు లభించింది. జనవరి ఎనిమిదవ తేదీన ప్రమాణ స్వీకారం నిర్వహించాలని సభ నిర్ణయించింది. గత అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు రాజీనామా చేసిన తరువాత నియమించిన ఎలక్షన్ కమిషన్ కానీ, ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఎలక్షన్ షెడ్యూల్ కానీ చెల్లవని వాటిని రద్దు చేసినట్లుగా భావించాలని, ట్రస్మా ట్రేడ్ మార్కును, లోగోను తక్షణమే రిజిస్టర్ కు చర్యలు తీసుకోవాలని సభ తీర్మానించింది.

సభ్యులు రాబోయే కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న యాదగిరి శేఖర్ రావు అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతును సభ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నుండి విష్ణువర్ధన్ రావు,ఖమ్మం అధ్యక్షులు కాంతారావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, నిజాంబాద్ అధ్యక్షులు నిత్యానందం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బీరప్ప, సిరిసిల్ల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, వనపర్తి అధ్యక్షులు జావిద్, నారాయణ పేట అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, గద్వాల అధ్యక్షులు బాబు నాయుడు, మహబూబ్ నగర్ ప్రధాన కార్యదర్శి ఆయుబ్, నాగర్ కర్నూల్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వీరాస్వామి, ఆసిఫాబాద్ అధ్యక్షులు కిషన్ రావు, జగిత్యాల అధ్యక్షులు మహాదేవ్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి, సంగారెడ్డి అధ్యక్షులు లింగ గౌడ్,సిద్దిపేట మాజీ అధ్యక్షులు సుభాష్, ఆదిలాబాద్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేకించి బడ్జెట్ పాఠశాలల కరస్పాండెంట్ల సమస్యలపై ఉద్యమించాలని వారికి నాయకత్వం అందుబాటులో ఉండాలని సభలో తీర్మానించారు.

# ఆన్ లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

### ప్రభుత్వ కళాశాల అధ్యాపకురాలు డా.ఎస్ ఝాన్సీ

**ఉప్పల్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా వాణిజ్య శాస్త్ర విభాగం సహా ఆచార్యులు డా. చిందం సత్యనారాయణ వినియోగదారుల క్లబ్ తరపున సమన్వయం చేశారు. ప్రభుత్వ సిటీ కళాశాల వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డా. ఎస్ ఝాన్సి ముఖ్య అతిథిగా విచ్చేసి కీలక ప్రసంగం చేశారు. అన్ లైన్ లో క్రయవిక్రయాలు ఊపందుకున్న ఈ కాలంలో వినియోగదారులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వినియోగదారుల హక్కులు బాధ్యతలు అనే అంశంపై వారు విస్తృత ఉపన్యాసం చేశారు. హక్కులపై అవగాహనతో మోసాలను ఎదుర్కొన్న అనేక సంఘటనలను వారు ఉదహరించారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కులపై జరిగిన వ్యాసరచన, ఉపన్యాసం పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, అకాడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, డా.ఎన్ రాజశ్రీ,డా.వి.చంద్రకళ, డా.జి.తిరుపతయ్య, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, పి.ధనలక్ష్మి, జి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జర్నలిస్టు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు చీకట్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్కాపురం ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు మిట్ట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

– కరీంనగర్, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):

# ప్రభుత్వ స్థలాల్లో యధేచ్చగా నిర్మాణాలు

- మున్సిపల్ రెవెన్యూ అధికారులపై అనుమానాలు
- ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు పత్రం
- సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్

**మేడిపల్లి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ మేడిపల్లి మండలంలో ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాలని, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వే.నెం 63/1, దేవేందర్ నగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల వెనుకాల 1000 గజాల స్థలంలో భూకబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. సర్వే.నెం 63/26–38, గౌతమ్ నగర్ కాలనీలో భూకబ్జాదారులు యధేచ్చగా అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారని అనేకమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చూసి చూడనట్టు వదిలి వేయడంతో ప్రభుత్వ భూమి అన్యాకాంతం అవుతుందన్నారు. భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ సెల్లార్లు, అక్రమ షెడ్లు, వక్స్ బోర్డ్, అదనపు అంతస్తులు, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే విషయాన్ని అనేకసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. అయినా కార్పొరేషన్ అధికారులు కూడా చూసి చూడనట్లు వదిలి వేయడంతో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయన్నారు. దీనివలన మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి పడుతుందన్నారు. ఈ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని లేనిచో చర్యలు తీసుకునేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి దండు రమేష్ పాల్గొన్నారు.

## తుప్పు పడుతున్న ప్రభుత్వ వాహనాలు

**ఇల్లందు, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ వాహనాలు కొన్ని నెలలుగా నిలిపి వేయడంతో తుప్పు పట్టి మున్సిపల్ కార్యాలయం వెనక భాగాన నిలిపివేయడం జరిగింది. పనుల కోసం యంత్రాలు పనిముట్లను సమకూర్చుకోగా వాటిని కొన్ని రోజులు ఉపయోగించి, చిన్న చిన్న మరమ్మతులు రావడంతో పాలకులు వాటిని మూలన పడేశారని స్థానికులు పేర్కొన్నారు. కొన్ని వాహనాలు మున్సిపల్ శాఖకు సంబంధించిన ప్రాంతాలలో నిరుపయోగంగా ఆ కార్యాలయాలకు సంబంధించిన ప్రదేశాలలో దర్శన మిస్తున్నాయని తెలిపారు. లక్షలు వెచ్చించి తెచ్చిన వాహనాలు నిరుపయోగంగా వదిలేసారంటూ స్థానికులు ఆరోపించారు. క్లీనింగ్ యంత్రం, ట్రాక్టర్ తడి పొడి చెత్త వాహనాలుపై శ్రద్ధ లేకుండా వాటిని మూలన పడేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనాలకు మరమ్మతులు చేయించి వాడుకలోకి తేవాలని ప్రజాధనాన్ని వృధా కాకుండా చూడాలని కోరారు.

## బిజెపిలో చేరనున్న కంబాల శ్రీనివాసరావు

### పదివేల మందితో చేరిక

### భారీ బహిరంగ సభకు ముమ్మర ఏర్పాట్లు

**గోకవరం, డిసెంబర్ 23 (నిఘ న్యూస్):** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఈ నెల 25వ తేదీన భారతీయ జనతా పార్టీలోకి చేరుతున్నారు. కానివిని ఎరగని రీతిలో రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సుమారు పదివేల మందితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. దీనికి సంబంధించి గోకవరంలోని తంటికొండ రోడ్డు సీఎండీ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సభకు ఇప్పటికే దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అక్కడక్కడ జరిగే బహిరంగ సభ తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామంలో జరగడం విశేషం. సభకు వచ్చే బీజేపీ పెద్దలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అతిథులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజల కోసం జర్మనీ షెడ్లు ఏర్పాటు చేసారు. ఈ సభకు వచ్చేవారి కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు, తాగునీరు, చిన్న పిల్లలతో వచ్చే వారు ఇబ్బంది పడకుండా పాలు తదితర ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. గోకవరం గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలన్ని కాశాయ జెండాలతో రెపరెపలాడుతున్నాయి. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల మతాల కతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరు జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్ట మంగరాజు, బీజేపీ మండల అధ్యక్షులు సత్తి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదిపుట్ల బైలు రిజర్వాయర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**చంద్రగిరి, డిసెంబర్ 23 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పేరసానిపల్లి పంచాయితీ గుండ్లగుట్లపల్లి సమీపంలో ఉన్న వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్ ను చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం పరిశీలించారు. ముందుగా పేరసానిపల్లి పంచాయితీ గుండ్లగుట్లపల్లికి చేరుకున్న చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఘన స్వాగతం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డి లు స్వాగతం పలికారు. పీలేరు దగ్గర ఉన్న అడవపల్లి రిజర్వాయర్ నుండి గుండ్లగుట్లపల్లి వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్‌కు నీరు చేరుతుంది. నీరు చేరిన అనంతరం నీరు శుద్ధి చేసి పైప్ లైన్ ద్వారా చిత్తూరు ఎన్టీఆర్ జలాశయంకు నీరు పంపిస్తారు. గుండ్లగుట్లపల్లి వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్ కు స్థలం ఇచ్చిన రైతులతో మాట్లాడినారు.

ప్రభుత్వానికి స్థలం ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెలించారా, లేదా అని చిత్తూరు జిల్లా కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చిత్తూరు జిల్లా కలెక్టర్ కు అడవిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు ఎన్టీఆర్ జలాశయంకు వచ్చే నీరును,కొంత నీరు పాకాల మండలంలోని చెరువులకు, రైతులకు నీరు అందించాలని చిత్తూరు కలెక్టర్ ను పులివర్తి నాని కోరారు. సానుకులంగా స్పందించిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ 0.2 టీఎంసీల నీళ్లను ఇస్తామని ఎమ్మెల్యే, రైతులకు హామీ ఇచ్చారు. 0.2 టీఎంసీల నీళ్ళను పాకాల మండలంలోని రైతులకు,చెరువులకు నీరు అందిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్,చంద్రగిరి ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రైతులు.గుండ్లగుట్టపల్లి వాటర్ ట్రీట్మెంట్ కు స్థలం ఇచ్చిన రైతులకు ఇచ్చిన నష్ట పరిహారం 9 లక్షల రూపాయలు మాత్రమే అని చిత్తూరు జిల్లా కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యేకు రైతులు తెలిపారు.రైతులకు మరింత నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ ఇచ్చారు. గుండ్లగుట్లపల్లి వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్ పనులకు టెండర్లు పిలిచి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.అనంతరం పదిపట్లబైలు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. పదిపట్ల బైలు రిజర్వాయర్ పూర్తి స్థాయి నిందడంతో పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,నాయకులు, కార్యకర్తలతో కలసి జల హారతి పట్టి చెరువును పరిశీలించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎంపీడీఓ అరుణ, మండల అధ్యక్షుడు నాగరాజు నాయుడు, టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com